వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 10, జూన్ 2025 | 16 పేజీలు




వార్త ఎఫెక్ట్



## ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూళ్ళు చేస్తే చర్యలు

నిజమైన పేదలకు ప్రభుత్వ ఫలాలు అందాలి

పార్టీకి చెడ్డ పేరు తెస్తే ఉపేక్షించేది లేదు : సూర్య

7లో..







## ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం చిన్న చూపు

**క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల ప్రస్తావన లేకపోవడం శోచనీయం**

**ప్రభుత్వాలు మారినా తమ రాతలు మారలేదు**

**ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ**

*జూన్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తేదీ 09.06.2025 సోమవారం రోజున ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం హైదరాబాద్ లోని ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జరిగింది అని స్థానిక ప్రభాతవార్తకు జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఈదురు వెంకన్న తెలియజేశారు. ఈ సమావేశంలో జూన్ 5 న జరిగిన ప్రభుత్వ క్యాబినెట్ సమావేశంలో ఆర్టీసీ కార్మికుల సమస్యలు ప్రస్తావించకపోవడం పట్ల, ప్రభుత్వం ఇచ్చిన హామీలు విస్మరించడం పట్ల జాక్ చైర్మన్ ఈదురు వెంకన్న,కో చైర్మన్ కె హనుమంతు ముదిరాజ్, వైస్ చైర్మన్ ఎం థామస్ రెడ్డి, కన్వీనర్ ఎండి మోలానా, కో కన్వీనర్లు కత్తుల యాదయ్య, సుద్దాల సురేష్, బి యాదగిరి లు ముక్తకన్ఠతో ఖండించారు. ప్రభుత్వాలు మారినా తమ రాతలు మారటం లేదని జాయింటెక్షన్ కమిటీ ఆవేదన వ్యక్తం చేసింది. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూడటం శోచనీయమని అన్నారు. అలాగే కార్మిక సమస్యలను పరిష్కరించుకోవడానికి కార్మికోద్యమాన్ని ఉధృతం చేయడమే ఏకైక లక్ష్యంగా భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామని స్పష్టం చేశారు. అందులో భాగంగా జేఏసీలో కలవని కార్మిక సంఘాలను జేఏసి లో భాగస్వామ్యం కావడానికి, ఉమ్మడి ఎజెండాతో, విశాల ఐక్యతతో ఒకే వేదిక ద్వారా ముందుకు పోవడానికి,"జూన్ 13 న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో " అన్ని ఆర్టీసీ కార్మిక సంఘాలతో సమావేశం నిర్వహిస్తున్నామని అందుకు సంబంధించిన ఆహ్వాన లెటర్లను అన్ని సంఘాల నాయకులకు అందజేస్తామని తెలిపారు.13.06.2025 న జరిగే అన్ని కార్మిక సంఘాల సమావేశం లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలగురించి చర్చించుకొని భవిష్యత్తు కార్యాచరణ తెలియజేయడం జరుగుతుంది. ఈ సమావేశంలో జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు జె రాఘవులు, ఎన్ కమలాకర్ గౌడ్, నరేందర్, రమేష్, మజీద్, బి పాపయ్య, కేఎస్ పాల్, బి. శ్రీనివాస్, బి కే మూర్తి, తదితరులు పాల్గొన్నారు అని జాక్ చైర్మన్ ఈదురు వెంకన్న తెలియజేశారు.



## దూరవిద్య కేంద్ర సైన్స్ విభాగాల అసిస్టెంట్ డైరెక్టర్‌గా డాక్టర్ శ్రీనివాస్

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 9 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ మైక్రో బయాలజీ విభాగ సహాయ ఆచార్యులు డాక్టర్ శ్రీనివాస్ ముంజుంకు విశ్వవిద్యాలయ దూర విద్య కేంద్ర సైన్సు విభాగాల అసిస్టెంట్ డైరెక్టర్ గా వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి



ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. డాక్టర్ ముంజుం శ్రీనివాస్ గతంలో మైక్రో బయాలజీ విభాగ అధిపతి గా, మైక్రో బయాలజీ విభాగ పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా, ఎస్సీ/ఎస్టి సెల్ సంచాలకులుగా, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్సు కాలేజీ న్యాక్ కోఆర్డినేటర్ గా పని చేసారు. ప్రస్తుత అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి.వెంకట గోపినాద్ పదవి కాలం పూర్తికావటంతో ఈ ఖాళి ఏర్పడింది. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ ముంజుం శ్రీనివాస్‌ను అభినందించారు.

## సమాజంలో రుగ్మతలను నిర్మూలించడమే పరిశోధన

**- డా.గడ్డం కృష్ణయ్య**

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 9 ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ రాజనీతి శాస్త్రంలో విభాగ అధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఆధ్వర్యంలో జరిగిన పరిశోధన విద్యార్థుల అవగాహన తరగతులలో డాక్టర్ గడ్డం కృష్ణయ్య బిఓఎస్ గారు కీలక ఉపన్యాసం చేస్తూ భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్య నిర్మాణానికి ప్రాతిపదికగా ఉండే విశ్వవిద్యాలయం వంటిది. ఇందులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు, సామాజిక రూపాంతరానికి కేంద్రీకృత పాత్ర పోషిస్తాయి. విధానాలు ఏకపక్షంగా రూపొందించబడినప్పటికీ, వాటిపై స్పందించే సామాజిక ఉద్యమాలు ప్రజాస్వామ్యానికి ప్రాణాధారంగా నిలుస్తున్నాయి. భారత ప్రభుత్వ విధాన నిర్మాణం, వాటి అమలు ప్రక్రియలు, సామాజిక ఉద్యమాల ప్రభావం, ఈ మధ్యగల పరస్పర సంబంధాలపై సామాజిక శాస్త్రాలు పరిశోధనా దృష్టితో సమాచార విశ్లేషణను అందిస్తాయి. భారతదేశంలో విధాన రూపకల్పన ఒక బహుళఅభిరుచుల, బహుళస్థాయిల ప్రక్రియ. పార్లమెంట్ చర్చలు, నేషనల్ కమిషన్లు, నితి ఆయోగ్ వంటి సంస్థల సూచనలు, మరియు రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు దీనిపై ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు నూతన విద్యా విధానం (ఎన్ఇపీ 2020), ఆయుష్మాన్ భారత్ వంటి విధానాలు ప్రజల సంక్షేమం దృష్ట్యా రూపొందించబడ్డాయి. పరిశోధనా ప్రశ్నలలో విధాన నిర్మాణంలో రాజకీయ వ్యవస్థ పాత్ర, ఎన్నికల మ్యానిఫెస్టోల ప్రభావం వంటి అంశాలు కీలకం.

విధానాల అమలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో, స్థానిక పరిపాలన యంత్రాంగం ద్వారా జరుగుతుంది. ఎంఎన్ఆర్ఇజిఎ స్వచ్ఛభారత్ వంటి పథకాల అమలులో జిల్లాల స్థాయిలో ఉన్న వ్యత్యాసాలు పరిశీలించదగ్గ అంశాలు. పాలసీ అమలులో అవినీతి, పరిపాలనా సామర్థ్యం వంటి అంశాలు అధ్యయనానికి విలువైనవి. సామాజిక ఉద్యమాలు ప్రభుత్వ విధానాలకు ప్రత్యామ్నాయ ప్రజాభిప్రాయాలను ప్రతినిధ్యం వహిస్తాయి. రైతంగా ఉద్యమాలు , నర్మదా బచావో ఆందోళన్, షాహీన్ భాగ్ ఉద్యమం వంటి సంఘటనలు ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తాయి. ఈ ఉద్యమాలు శాంతియుతంగా మార్పును కోరుతూ ప్రభుత్వ నిర్ణయాలను ప్రభావితం చేశాయి. సోషల్ మీడియా వేదికగా పుట్టుకొచ్చిన ఉద్యమాలు కూడా ప్రభావశీలంగా మారాయి. విద్యార్థులు డిజిటల్ పాలన, పర్యావరణ ఉద్యమాలు, పాపులిజం వంటి తాజా అంశాలపై పరిశోధన చేయవచ్చు. కేస్ స్టడీలు, ఇంటర్వ్యూలు, ఎన్నికల డేటా విశ్లేషణ, వంటి ఆధారిత మూలాల నుండి సమాచారం సేకరణ తదితర పద్ధతులు అనుసరించవచ్చు. భారత రాజకీయ వ్యవస్థను అధ్యయనం చేయాలనుకునే విద్యార్థులకు ప్రభుత్వ విధానాలు మరియు సామాజిక ఉద్యమాలు అత్యంత ప్రాధాన్యతగల పరిశోధన క్షేత్రాలు. పాలసీ రూపకల్పనలోని రాజకీయ వైఖరులు, సామాజిక ఉద్యమాల ప్రభావాలు, మారుతున్న పాలనా ధోరణులు. నేటి సమాజానికి అవసరమైన శాస్త్రీయ, ఆధారిత అధ్యయనాలను విద్యార్థులు చేయగలగాలి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ వడ్లకొండ సత్యనారాయణ, డాక్టర్ వాడపల్లి నాగరాజు రాజనీతి శాస్త్ర మరియు వివిధ సామాజిక శాస్త్రాలకు సంబంధించిన పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.




## భూ భారతి సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలి

*జనగామ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :*

ఈ నెల మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న భూభారతి సదస్సులు రైతులకు అర్థం అయ్యే రీతిలో పకడ్బందీగా నిర్వహించాలని సీఎంఆర్ఓ ప్రాజెక్ట్ సిసిఎల్ఏ సెక్రటరీ మంద మకరందు అధికారులను ఆదేశించారు. సోమవారం జనగామ మండలం యశ్వంత్ పూర్‌లోని పాఠశాలలో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహణతీరును సెక్రెటరీ ఆర్డీవో గోపిరామ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. భూభారతి చట్టం తీసుకొచ్చింది రైతుల కొరకేనని రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తులను పరిశీలిస్తూ తెలియనివి ఉంటే అధికారులను అడిగి తెలుసుకోవాలని పొరపాట్లు చేయరాదన్నారు. భూభారతిలో రైతుల ప్రతీ ఒక్క సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గోపిరామ్ తాసిల్దార్ హుస్సేన్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ కగార్‌ను ఆపివేయాలి

**- విప్లవకారులతో కేంద్ర ప్రభుత్వం చర్చలుజరపాలి**

**- ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 9 ప్రభాతవార్త :*

మధ్య భారతదేశంలో ఆదివాసులపై జరుగుతున్న దాడిని వ్యతిరేకిస్తూ, శాంతి చర్చలకు సుముఖంగా ఉన్న మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్చలను జరపాలని కాకతీయ యూనివర్సిటీలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో "శాంతి చర్చలు విద్యార్థుల బాధ్యత" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సిపిఐ (మావోయిస్ట్) పార్టీ శాంతి చర్చల జరపాలని పలు దఫాలుగా ప్రకటనలు విడుదల చేసినా కేంద్ర ప్రభుత్వం చర్చలకు సానుకూలత చూపకపోగ వ్యతిరేకిస్తున్న సందర్భంలో సమాజంలో ఉన్న ప్రజలు ఏ పాత్ర వహించాలి అని మేధావులు, విద్యార్థి సంఘాలు చర్చించారు. డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అయిన భారతదేశం శాంతిని కోరుకునే దేశం అని, మావోయిస్టులు చర్చలకు సానుకూలంగా ఉన్నా ప్రభుత్వం నుండి స్పందన లేకపోవడం సరికాదని, శాంతి చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడడానికి ముందుగా కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటన చేయాలనీ, ఆపరేషన్ కగార్‌లో చనిపోయేవాళ్ళు ఈ దేశ పౌరులు, ఆదివాసులేననీ, ఏ సమస్య అయినా శాంతితో, చర్చలతోనే ముగుస్తుందనీ, ఆపరేషన్ కగార్ రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగం బద్ధంగా నడుచుకునే ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని గౌరవించి విప్లవకారులతో చర్చలు జరపాలన్నారు. పౌర హక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్ చందర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో విప్లవకారులను చంపడానికి వెళ్తున్న పోలీసులు, పారా మిలటరీ బలగాలు ఏకపక్షంగా కాల్పులు జరుపుతూ కనీసం విప్లవ కారుల శవాలను కూడా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకుండ, అమరుల కుటుంబ సభ్యుల పట్ల బీజేపీ ప్రభుత్వం కర్కషంగా వ్యవహరిస్తున్నదని అన్నారు. అలాగే వీసీకె పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర శ్రీనివాస్ మాట్లాడుతు రాజ్యాంగాన్ని ఉల్లంఘించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదని, మధ్య భారతదేశంలో ఉన్న ఈ దేశ మూల వాసులపై కేంద్ర ప్రభుత్వ పార మిలటరీ బలగాల తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, కేంద్ర ప్రభుత్వం వెంటనే విప్లవ కారులతో చర్చలు జరిపాలని, మధ్య భారతదేశం లో జరుగుతున్న రాజ్యాంగ ఉల్లంఘనలను ఆపివేయాలి అన్నారు. భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టు చర్చలకు సిద్ధం అని ప్రకటిస్తున్న కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమే అన్నారు. సిపిఐ(యంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ వలన ఆదివాసుల హక్కులు ప్రమాదంలో పడ్డాయని, ప్రజల జీవించే హక్కుపైన కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విరసం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి కుమారస్వామి, పీస్ కమిటీ రాష్ట్ర నాయకులు సాధిక్ అలీ, అభ్యుదయ రచయితల సంఘం నాయకులు శంకర్ నారాయణ మార్క్స, సైంటిఫిక్ స్టడీ ఫోరం(ఎస్ఎస్ఎఫ్) రాష్ట్ర కన్వీనర్ చార్వక, పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేశ్, టిఎస్‌డిఎస్ ఏ రాష్ట్ర కన్వీనర్ క్రాంతికుమార్, బిఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు శివ, బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి జున్ను రాజు, తెలంగాణ స్టూడెంట్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్, ఏఐడీఎస్ఓ కేయు అధ్యక్షులు మధు, ప్రోగ్రెసీవ్ స్టూడెంట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సనత్ జై సూర్య, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, బిఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, యువ రచయితల సంఘం నాయకులు హథిరాంలతో పాటు పలు సంఘాల నాయకులు, ప్రజాస్వామ్యకవాదులు మేధావులు, విద్యార్థి సంఘ నాయకులు, యూనివర్సిటీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళను హత్య చేసిన వ్యక్తి రిమాండ్

*భీమదేవరపల్లి జూన్ 9 ప్రభాతవార్త:*

గట్ల నర్సింగాపూర్ గ్రామంలో మహిళను హత్య చేసిన వ్యక్తిని రిమాండ్ చేసినట్టు ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి తెలిపారు. సోమవారం రోజున ముల్కనూర్ పోలీస్ స్టేషన్ ప్రెస్ మీట్ లో ఏసిపి ప్రశాంత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 5న గట్ల నర్సింగాపూర్ గ్రామంలో కోల సుమలత అనే వివాహిత ను అతికిరాతంగా చంపారని సమాచారం అందిన వెంటనే స్థానిక ఎస్సై సాయి బాబుకు వెళ్లి చూడగా మృతురాలు కిరాయి ఉన్న ఇంట్లో బలమైన గాయాలతో విగత జీవిగా రక్తపు మడుగులో పడి ఉండడంతో మృతురాలు కూతురు తేజస్విని అడిగి తెలుసుకోగ గట్ల నరసింగాపూర్ గ్రామానికి చెందిన గుల్ల రాజు గత 20 22వ సంవత్సరంలో ఆవు దూడ కోసం గొడవ కాగా మృతురాలి బావ అయినా కోల సంపత్ ను నిందితుడు దాడి చేసి చేయి విరగగొట్టగా కేసులో రెండు రోజులు జైలు శిక్ష అనుభవించి తిరిగి వచ్చి ఈ కేసులో మృతురాలు ప్రధాన సాక్షి గా ఉన్నందున సాక్ష్యం చెప్పవద్దని బెదిరింపులకు గురిచేసి 2024లో మృతురాలి కొడుకు అయినా కోళ్ల వెంకటేష్ ను తల వెనుక భాగంలో తీవ్ర గాయం కాగా ముల్కనూర్ పోలీస్ స్టేషన్లోకేసు నమోదు చేసి 2 నెలలు జైలు శిక్ష అనుభవించి తిరిగి గ్రామానికి చేరుకున్నాడు. మొదటి కేసులో ప్రధాన సాక్షి గా ఉన్న మృతురాలను ఈ నెల 11న సాక్ష్యం చెప్పవద్దని రాజీకి రావాలని మృతిరాలను కోరగా సమ్మతించకపోవడంతో ఈనెల 5న మృతురాలు కిరాయి ఉన్న ఇంట్లోకి ప్రవేశించి గొడ్డలితో తలపై తీవ్రంగా గాయం చేసి మృతిరాల సెల్ ఫోను, దాడికి ఉపయోగించిన గొడ్డలిని తీసుకొని తన ద్విచక్ర వాహనంపై పరారయ్యారని తెలిపారు. నిందితుడి కోసం మూడు బృందాలుగా ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, ఎల్కతుర్తి ఎస్సై ప్రవీణ్, వంగర ఎస్సై దివ్య చాకచక్యంగా నిందితుడిని ఈ రోజున ముల్కనూర్ సమ్మక్క కమాన్ వద్ద అదుపులోకి తీసుకున్నారని నిందితుడువాడిన గోడ్డలిని, మృతురాలు సెల్ఫోన్, నిందితుడి ద్విచక్ర వాహనం సేకరించినట్టు తెలిపారు. నిందితుడైన గుండ్ల రాజును చాకచక్యంగా పట్టుకున్న ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై సాయిబాబు, ఎలుకతుర్తి ఎస్ఐ ప్రవీణ్, వంగర ఎస్సై దివ్య తోపాటు పోలీస్ సిబ్బందిని ఎసిపి ప్రశాంత్ రెడ్డి అభినందించారు. అనంతరం నిందితుడిని రిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు



# ధర్జాగా భూకబ్జాలు..

**నకిలీ దస్తావేజులు తయారు చేసి రికార్డుల్లోకి..**

**అధికారులను తప్పుదారి పట్టించి కబ్జా రికార్డుల్లోకి..**

**పార్టీ ఏదైనా అధికార పార్టీ నాయకులతో అంటకాగుతూ.**

**.పేద ధనిక ప్రభుత్వం తేడా లేకుండా అందరి స్థలాలు కబ్జా**

*వరంగల్ క్రైం జూన్ 9 ప్రభాతవా*

గ్రేటర్ వరంగల్ జిల్లాలో కబ్జాలు నిత్యం సర్వ సాధారనంగా మారుతున్నాయి. పేద ధనిక ప్రభుత్వం తేడా లేకుండా అందరి స్థలాలను కబ్జాలకు పాల్పడుతున్నారు. నకిలీ దస్తావేజులు తయారు చేసి ప్రభుత్వం అధికారులను తప్పుదారి పట్టించి దర్జాగా కబ్జాలకు పాల్పడుతున్నారు. అంగబలం అర్థబలం రాజకీయ బలం ఉపయోగించి కేసులను సైతం తమకు అనుకూలంగా మలుచు కుంటున్నారు. తాజాగా సోమవారం కిలా వరంగల్ మండలం ఉర్సు రెవెన్యూ విలేజ్ మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో కబ్జా పర్వం చోటు చేసుకుంది. తనకు వారసత్వంగా సంక్రమించిన స్థలం కబ్జా చేసారని పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య యత్నంకు పాల్పడిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. ఖమ్మం బైపాస్ తాళ్ల పద్మావతి కళాశాల సమీపంలో కరీమాబాద్ నివాసి ఆటో డ్రైవర్ పోలపాక కుమారస్వామి (55) ఆత్మహత్యయత్నం ఘటన వెలుగు చూసింది. సన్నిహితులు తెలిపిన వివరాల ప్రకారం వారికీ వచ్చిన ఆరు ఎకరాల భూమి తన తండ్రి తాత హయాంలో అమ్ముకోగా మిగిలిన 14 గుంటల మిగులు భూమిని బండి కుమారస్వామి కబ్జా చేసినట్లు ఆరోపణ చేశారు. తాను రెవిన్యూ అధికారులను తప్పుదారి పట్టించి రికార్డులోకి వచ్చారనీ తెలిపారు. తదనంతరం హనుమకొండకు చెందిన పులి రజనీకాంత్ అనే వ్యక్తికు అమ్మగా అయన అక్రమ నిర్మాణం చేసున్నట్లు ఆవేదన చెందారు. గత కొన్ని సంవత్సరాలుగా స్థానిక మండల కార్యాలయం, పోలీస్ స్టేషన్, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరగడమే సరిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ స్థలం తమకు దక్కాదేమోనని మనస్థాపంతో సోమవారం ఆత్మహత్య యత్నంకు పాల్పడినట్లు సన్నిహితులు తెలిపారు. దళితుని భూమిని కబ్జా చేసిన భూకబ్జా దారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.





# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే భాద్యతను మహిళా సమాఖ్యలు తీసుకోవాలి

## -ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్

*పర్వతగిరి, జూన్ 9, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే భాద్యతను మహిళా సమాఖ్యలు తీసుకోవాలని ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి,పీఎం మోడల్ స్కూల్, కేజీబీవీ, ప్రాథమిక పాఠశాల పర్వతగిరి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులతో గ్రామసభ ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల పరిషత్ అభివృద్ధి అధికారి మాలోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే బాధ్యతను గ్రామంలోని మహిళా సమాఖ్య,డ్వాక్రా గ్రూపులు,అంగన్వాడీ,యువజన సంఘాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రతి నెల జరిగే సమావేశాలలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై చర్చించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి, స్కూల్ కంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీదేవి, కస్తూరి గాంధీ బాలిక విద్యాలయం స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరమణారెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వెంకన్న, వెలుగు సమాఖ్య సిసి కాంతయ్య, సిఏలు నర్మద, ఉమా, స్రవంతి, డ్వాక్రా గ్రూపు మహిళలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు, గ్రామపంచాయతీ కారోబార్ మేడిశెట్టి కరుణాకర్,గ్రామస్తులు పాల్గొన్నారు.



# పెంచికలపేట్ ఎల్లమ్మ గుడి లో చోరీ....

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి..*

మండలంలోని పెంచికల్పేట గ్రామంలో సోమవారం రోజున ఎల్లమ్మ గుడిలో చోరీకి గురైనట్లు ఎల్లమ్మ గుడి యాజమాన్యం తెలిపారు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు ఎవరు లేని సమయంలో చొరబడి బంగారం వెండి నగదులను ఎత్తు కెళ్లినట్లు ఆనావాళ్లు ఉన్నాయని తెలిపారు ఇట్టి విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఎల్లమ్మ గుడి అధ్యక్షులు ఫిర్యాదు మేరకు పంచనామ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు...

# ఇద్దరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

*కొత్తగూడ జూన్ 9 ప్రభాతవార్త*

ఇద్దరిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు అయినట్లు ఎస్సై కుశ కుమార్ తెలిపారు. మండలంలోని సాదిరెడ్డిపల్లి గ్రామంలో కిరాణా షాప్ యజమాని అయిన వాసం మహేందర్ మరియు అతని భార్యపై నిన్నటి రోజు అనగా ఆదివారం రాత్రి 8 గంటలకు ఎంచగూడెం గ్రామస్తుడైన తరాల అనిల్ మరియు అతని భావ అయిన ఒగ్గు దేవేందర్ ఇద్దరు కలిసి దాడి చేసి కొట్టి గాయపరచగా వీరిద్దరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు సోమవారం తెలిపిపారు.

# నేరాలు-దారుణాలు

# ప్రభుత్వ విద్యా పరిరక్షణకై ఉద్యమించాలి జస్టిస్ చంద్రకుమార్

*జూన్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐ ఎఫ్ డి ఎస్) తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక శిక్షణ తరగతులు మియాపూర్ ఎంఏ నగర్ ఆఫీసులో ప్రారంభమయ్యాయి అని ఎ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారుఈ శిక్షణ తరగతులకు ప్రారంభ ఉపన్యాసకులుగా విచ్చేసినటువంటి ..జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన




బిజెపి తన రెండవసారి ప్రభుత్వ ఏర్పడిన కాలంలోనే నరేంద్ర మోడీ విద్యా రంగంలో కేంద్రీకరణ కార్పొరేటీకరణ, కషాయీకరణను వేగవంతం చేయడానికి నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి అందులో భాగంగా ఈ మధ్యకాలంలో ఎన్ టి ఏ లాంటి కేంద్రీకృత విధానాలకు ఆమోదముద్ర వేసి పేపర్ లీకేజీ కావడం, అమ్ముకోవడానికి ప్రోత్సహించడం వలన నీటి పరీక్ష రాసిన 24 లక్షలకు పైగా విద్యార్థులకు అన్యాయం చేశారు అని వారన్నారు. నేడు దేశంలో అనేక పోటీ పరీక్ష పత్రాలు లీకేజ్ అరికట్టడంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వం విఫలయింది. 2014 కేంద్ర బడ్జెట్లో విద్యకు 6 శాతం నిధులు కేటాయిస్తే 2024 వరకు 2.5 శాతానికి తగ్గింది. పాఠ్యాంశాల నుండి డార్విన్ జీవ పరిణామ సిద్ధాంతాన్ని, పిరయాడిక్ టేబుల్స్ ని తీసివేయడం, మొగలుల చరిత్రను తొలగించడం లాంటి చర్యలు శాస్త్రీయ దృక్పదాన్ని హేతుబద్ధతను తుదమోట్చిచడం జరుగుతున్నది. పాఠశాల విద్య పై 5+3+3+4 పద్ధతిలో వ్యవస్థీకరించి పార్టీ ప్రణాళికలను పాఠశాల విద్య వ్యవస్థను ధ్వంసం చేస్తున్నారు. ఇటువంటి దుష్పరినామాలకు దారి తీసిన నూతన జాతీయ విద్యా విధానం మీద రాష్ట్ర ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదు. నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం ద్వారా ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి యొక్క వ్యక్తిగత వాదమైన మనువాదాన్నీ,విద్య కషాయికారణ అనే ఎజెండాలను అమలు చేసే దిశగా బలంగా పూనుకుంది కావున బిజెపి యొక్క మనువాద మత చాందస భావాలను వ్యతిరేకిస్తూ శాస్త్ర విద్యా విధానం కావాలని ప్రవేట్ యూనివర్సిటీల బిల్లులకు వ్యతిరేకంగా మరియు ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థలను రద్దుచేసి కామన్ స్కూల్ విద్యా విధానంపై అనేక పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రజాపాలన పేరు మీద గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పాత విధానాన్ని కొనసాగిస్తుంది తన మేనిఫెస్టో లో విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 15 శాతం నిధులు కేటాయిస్తానని చెప్పి 7.3 శాతం మాత్రమే కేటాయించడం సిగ్గు చేటు అన్నారు. ఈ అభ్యాసన సంక్షోభం నుండి రాష్ట్రం బయటపడడానికి సరైన విధానం తీసుకురాకుండా కొత్తగా వచ్చిన ప్రభుత్వం కొన్ని ఆకస్మిక ఆలోచన అనాలోచిత చర్యలు చేపడుతుంది సుమారు 30 వేల పాఠశాలలను అభివృద్ధి చేసే బదులు బిఆర్ఎస్ ప్రభుత్వం గురుకుల పాఠశాల అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం మండలానికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నియోజకవర్గానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ అనీ ,ప్రభుత్వ రంగంలో ఉన్న 17 యూనివర్సిటీలను సమగ్రంగా అభివృద్ధి చేసే బదులుగా స్కిల్ యూనివర్సిటీ అనీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ అని కొన్ని పొంతనలేని చర్యలు చేపడుతుంది కాబట్టి తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థి నిరుద్యోగ విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థులు ఉద్యమించాలని వారు అన్నారు ప్రభుత్వ విద్య వ్యవస్థను పటిష్టం చేయాలనీ వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతులకు ప్రిన్సిపాల్ గా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో, ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు పల్లె మురళి, రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి, ఏ ఐ ఫ్ డి ఎస్ జాతీయ కమిటీ సభ్యులు, రాష్ట్ర కమిటీ సభ్యులు టింకటి కుమార్, హైదరాబాద్ కన్వీనర్ శ్రీకాంత్, మార్త నాగరాజ్, పోలబోయిన రాజు , సాయిరాం రెడ్డి, జవాజి, శ్రీజిత్ , అరుణ్, వేణు తదితరు పాల్గొన్నారు అని ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున తెలిపారు.

# కాటారం వార్త

# అధైర్య పడొద్దు... అర్హులందరికీ ఇళ్లు మంజూరు ఇస్తాం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

*చిట్యాల, జూన్ 9 ప్రభాతవార్త:*

అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ గృహాలను మంజూరు ఇస్తామని, ఎవరు అధైర్య పడద్దని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. మండలంలోని ఒడితల, ఆశి గడ్డ తండా, గోపాలపురం, కొత్తపేట, బావు సింగ్ పల్లి, జడలు పేట, వరి కోల్ పల్లి, నైన్ పాక, అందుకు తండా, గిద్ద ముత్తారం, కాల్వపల్లి, నవాబుపేట, తిరుమలాపురం, జూకల్, చల్లగరిగ, చిట్యాల గ్రామాలలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించి, ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శంకుస్థాపనలు, ముగ్గులు పోశారు. అనంతరం ఆయా గ్రామాలలో మంజూరైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ, ఎంపీడీవో, తహసిల్దార్ ల తో కలిసి లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. గత ప్రభుత్వ ఆయాములో డబుల్ బెడ్ రూమ్ లను నిర్మించిన దాఖలాలు లేవని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ పథకం ద్వారా ప్రతి ఏటా నియోజకవర్గానికి దశలవారీగా ఇందిరమ్మ గృహాలను మంజూరు చేయడం



జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీలు ఇందిరమ్మ గృహాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం అవివేకం అన్నారు. ఇది ముమ్మాటికి పిరికిపందల చర్యని మండిపడ్డారు.. ఇందిరమ్మ గృహాల మంజూరి కోసం లబ్ధిదారులు ఎవరికి లంచాలు ఇవ్వద్దని తెలిపారు. అలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. బావు సింగ్ పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. వివిధ గ్రామాలలో జరిగిన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నట్లు చెప్పారు. రైతుల రుణమాఫీ, రైతుబంధు, సబ్సిడీపై గ్యాస్ కనెక్షన్, విద్యుత్తు, రాజీవ్ యువ వికాసం పథకంలో నిరుద్యోగులకు, కులవృత్తులకు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ప్రధానంగా మహిళలకు. వడ్డీ లేని రుణాలు, ఉచిత బస్సు సౌకర్యం కల్పించి ప్రజాదరణ పొందుతున్నట్లు చెప్పారు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుయుక్తులు చేసినా ఎదుర్కోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేశారు. స్కాములు, స్కీముల్లో అవినీతి అక్రమాలకు పాల్పడిన బి ఆర్ ఎస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఒక చారిత్రక కట్టమని పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వంలో చేసిన అప్పులను అధిగమిస్తూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న విషయాన్ని సమావేశాల్లో గుర్తు చేశారు. సమావేశంలో జిల్లా మండల అధికారులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

*కాటారం, జూన్ 9, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని గంగారం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరియు అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబ సభ్యులను ఆదివారం రాత్రి రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులు

### కాటారం తహసిల్దార్ నాగరాజు

### రెవెన్యూ సదస్సులో 301 దరఖాస్తుల స్వీకరణ

*కాటారం, జూన్ 9, ప్రభాతవార్త*



సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని ఖాతారం తహసీల్దార్ ఏ.నాగరాజు తెలిపారు. సోమవారం కాటారం మండలంలోని దేవరంపల్లి, గూడూర్ గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ సదస్సులను రేగులగూడెం, జాదరావుపేట గ్రామపంచాయతీలలో నిర్వహించడం జరిగిందని తెలిపారు. దేవరంపల్లి రెవెన్యూ సదస్సులో 172 దరఖాస్తులు గూడూరులో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో 129 దరఖాస్తులు మొత్తం కలిపి 301 స్వీకరించడం జరిగిందని తాసిల్దార్ నాగరాజు తెలిపారు. నేడు మంగళవారం గారెపల్లి, గుమ్మళ్లపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భూ సమస్యలకు సంబంధించిన రైతులు ఇట్టి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సహచర మిత్రుడి కుటుంబానికి రూ 65 వేల ఆర్థిక సహాయం.

*చిట్యాల, జూన్ 9 ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి చెందిన పిట్టల రాజేందర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడి సహచర మిత్రులు 2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు రాజేందర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అనంతరం రూ 65 వేల ఆర్థిక సహాయాన్ని పిల్లల పేర పోస్ట్ ఆఫీస్ లో చేసిన బాండును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. రాజేందర్, పోతుగంటి శ్రీధర్, చిలుముల రాజేందర్, జెట్టి కుమారస్వామి, దూడం సతీష్, గుర్రం తిరుపతి, ఉప్పుల కిరణ్, గుర్రం శంకర్, కోలుగూరి రాజేందర్, ఏ కు రామ లక్ష్మణ్ సహచర మిత్రులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

### కొత్తపల్లిలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

*కాటారం, జూన్ 9, ప్రభాతవార్త*



కాటారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కొత్తపల్లి గ్రామంలో స్థానిక వైద్యాధికారిని డాక్టర్ ఎం. మోనిక ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వర్షాకాలం వస్తున్న సందర్భంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా కొత్తపెల్లి గ్రామంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, కరోనా, డయేరియా వ్యాధులు ప్రబలకుండా ఉండాలంటే మన గ్రామంలో మరియు మన ఇంటి చుట్టు పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. డ్రైడేలు ప్రతి శుక్రవారం మంగళవారము తప్పకుండా ప్రజలు డ్రైడేలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ వైద్య శిబిరంలో ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ సుమన్, ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి, హెల్త్ అసిస్టెంట్స్ సమ్మయ్య, ఏఎన్ ఎం నాగరాణి, ఆశా కార్యకర్తలు సుజాత, పార్వతీ, సరిత పాల్గొన్నారు.

## మృత కుటుంబానికి మంత్రి శ్రీధర్ బాబు పరామర్శ

*మహాముత్తారం, జూన్ 9, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన బొల్లెడ్ల పాండు కుటుంబాన్ని ఆదివారం రాత్రి రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మేడిగడ్డలో శనివారం ఆరుగురు బాలురు గల్లంతయి మరణించిన వారిలో కొర్లకుంట గ్రామానికి చెందిన బొల్లెడ్ల పాండు కుమారుడు ఉండగా వారి ఇంటికి ఆదివారం రాత్రి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. అయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు పక్కల సడవలి, పీసీసీ మెంబర్ బెల్లంకొండ కిష్టయ్య, కాళేశ్వరం డైరెక్టర్ ముక్కెర రాజమల్లు గౌడ్, మాజీ కో అప్షన్ సభ్యులు నజీర్ ఖాన్, గ్రామ శాఖ అధ్యక్షులు ముక్కెర రాజు గౌడ్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

*చెన్నారావుపేట, జూన్ 9, ప్రభాతవార్త*



ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు అందుబాటులో ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారిని బైరి సరళ అన్నారు. ఈ మేరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని జల్లి, జోజిపేట, నారాయణతండా గ్రామంలో సోమవారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలకు వెళ్లి డబ్బులు ఖర్చు చేసుకునేకంటే ఉచితంగా అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలను వినియోగించుకోవాలన్నారు. గతంలో ఎంతో మంది విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదిగా రన్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం సమర్థవంతంగా పనిచేస్తూ విద్యా ప్రమాణాలు పెంచాలన్నారు. కాగా జల్లి ప్రభుత్వ పాఠశాల వంద శాతం పదో తరగతి ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఫణికుమార్, ఎంపిడివో శ్రీవాణి, ఆయా పాఠశాలల హెచ్ఎంలు, ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టం ద్వారా సమస్యల పరిష్కారం

*దుగ్గొండి, జూన్ 9, ప్రభాతవార్త*

భూభారతి చట్టం ద్వారా సమస్యలు పరిష్కారం జరుగుతుందని డిప్యూటి తహసీల్దార్ ఉమా అన్నారు. మండలంలోని తిమ్మంపేట గ్రామంలో సోమవారం భూభారతి చట్టం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సమస్యలు ఉంటే భూభారతిలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రైతుల సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్, రాజేందర్, సారంగం, సునిత తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మిక రిసోర్స్ పర్సన్ లకు ఒకరోజు శిక్షణ

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 9 :*

అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు శిక్షణ ఇవ్వడం కొరకు రిసోర్స్ పర్సన్ లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రాథమిక పాఠశాల లష్కర్ బజార్ హనుమకొండలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ప్రారంభ సమావేశానికి జిల్లావిద్యాధికారి శ్రీమతి డి వాసంతి హాజరై మాట్లాడారు. పాఠశాలల్లో స్వచ్ఛత కొరకు పూర్తి బాధ్యత యుతంగా ఉండాలని కోరారు. పాఠశాల పరిసరాలు, టాయిలెట్లు పూర్తిగా శుభ్రం చేసు కోవాల్సిందిగా కోరారు. ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా ఉండాలని తద్వా రా విద్యార్థులు మంచి ఆరోగ్యవంతులై విద్యను అభ్యసించాలని కోరారు. శుభ్రత కలిగిన పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పారిశుద్ధం కోసం వాడబడే పరికరాలు, కెమికల్స్ ను పరిచయం చేశి, వాటిని ఉపయోగించి పాఠశాల ఆవరణ, టాయిలెట్లు, చెట్లు గదులను, శుభ్రం చేశారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ ప్లానింగ్ కోఆర్డినేటర్ బి మహేష్ , ప్రభుత్వ ప్రాక్టీసింగ్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుధర్మయ్యరిసోర్స్ పర్సన్ టీ. నరేష్ పారిశుధ్య కార్మికులు లావణ్య, ప్రమీల మరియు ప్రతి మండలం నుండి ఒక ఉపాధ్యాయుడు ఇద్దరు పారిశుధ్య సిబ్బంది మండల రిసోర్స్ పర్సన్స్ గా పాల్గొన్నారు.




## ఆర్టీసీ ప్రత్యేక టూర్ ప్యాకేజ్ పోస్టర్లను, ఆవిష్కరించిన రీజనల్ మేనేజర్ డి. విజయభాను

*జూన్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తేదీ 9062025 సోమవారంరోజున ఉదయం 12.00గంటలకు రీజనల్ మేనేజర్ కార్యాలయం హన్మకొండ లో టిజిఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వి. సజ్జనార్ ఆదేశాల మేరకు ప్రత్యేక టూర్ ప్యాకేజీ పోస్టర్ లను, కరపత్రాలను రీజనల్ మేనేజర్ డి.విజయ భాను ఆవిష్కరి ంచారు. ఈసందర్భగా రూట్1లోరామప్ప భోగతా జలపాతంమల్లూరు ఎక్స్‌ప్రెస్ బస్సు ద్వారా సందర్శనకు ఒక్కొక్కరికి 530/ చొప్పురూట్2 ద్వారాపంచారామాలుప్రసిద్ధ 5 శివాక్షేత్రలైఅమరావతి బీమవరంపాలకొల్లు ద్రాక్షారామంసామర్లకోట సందర్శనకుఒక్కొక్కరికి 2300/ చొప్పున ఛార్జ్ ద్వారా భక్తులకు ఇట్టి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ నెల 27 న యాత్ర బస్సు లు బయలుదేరుతాయని భక్తులు ఉపయోగించుకోవాల్సిందిగా, అలాగే 30 మంది కలిసి వచ్చినచో వారికి బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్టుగా, అలాగేకార్పొరేషన్ సభ్యులు గానీపరపతి సంఘ సభ్యులు గానీ అడిగినచో వారికి బస్సును ఏర్పాటు చేస్తున్నట్టుగా తెలిపారు. ఇట్టి కార్యక్రమంలోడిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్) కేశరాజు భానుకిరణ్, వరంగల్2 డిపో మేనేజర్ వి. జ్యోత్స్న, వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, అకౌంట్ ఆఫీసర్ ఎల్. రవీందర్, పిఓ డి సైదులు, ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి, అసిస్టెంట్ ఇంజనీర్ అమల మొదలైన వారు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలల పారిశుద్ధ కార్మికులకు ఒక్కరోజు శిక్షణ

*ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం జూన్ 9 :*

హనుమకొండ జిల్లా స్థాయిలో కస్తూరిబా పాఠశాలలు, బాలికల వసతి గృహాలు మరి అన్ని సంక్షేమ హాస్టల్లలో పనిచేసే పారిశుద్ధ కార్మికులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం కే జి బి వి హసన్పర్తి నందు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో క్లీనింగ్, హైజిన్ మరియు శానిటేషన్ పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ శిక్షణలో క్లీనింగ్ కి వాడే పరికరాలు మరియు టెక్నిక్స్ గురించి అవగాహన కల్పించడం జరిగింది మరియు పరిసరాలను, టాయిలెట్స్ ను ఎలా క్లీన్ చేయాలో ప్రాక్టికల్ గా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి ఈ సీ ఓ సునీత హాజరై మాట్లాడారు ఈ శిక్షణ కార్యక్రమంలో స్వీపర్లు నేర్చుకున్న క్లీనింగ్ లోని మెలుకులను అమలు చేయాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మరుగుదొడ్లను క్లీన్ గా ఉంచాలని సూచించారు. పరిసరాలు, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉన్నప్పుడే విద్యార్థినులు ఆరోగ్యంగా ఉంటారని తెలియజేశారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో 28 మంది పరిశుద్ధ కార్మికులు హాజరయ్యారు. ఇంకా ఈ కార్యక్రమంలో కేజీబీవీ హసన్పర్తి స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఇతర కేజీవీబీల స్పెషల్ ఆఫీసర్స్, డి ఆర్ పి రూప, ఏ ఎన్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ఐక్యవేదిక సభ్యుల పండ్ల మొక్కల వితరణ

*ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం జూన్ 9 :*

పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక శాశ్వత సభ్యులు కె.మధుకర్ (అలహాబాద్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్, ఉప్పర్ పల్లి, వేలేరు) 20 రకాల 50 పండ్ల చెట్లను తెలంగాణ బాలుర రెసిడెన్షియల్ కాలేజీ, వేలేరులో నాటుటకు విరాళంగా ఇచ్చారు. అట్టి చెట్లను ఈరోజు ప్రిన్సిపాల్ డాక్టర్ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు, ముఖ్య అతిథిగా వేలేరు మండలం తహసీల్దారు అజ్మీర కోమి పాల్గొని చెట్లునాటి , దాత కొల్లూరి మధుకర్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ఐక్య వేదిక వరంగల్ అధ్యక్షుడు కె.పురుషోత్తం పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉఫెప్ కోశాధికారి సుధాకర్ స్వామి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్ , కాలేజీ లెక్చరర్స్, గ్రామ మాజీ సర్పంచ్, మధుకర్ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసినందుకు దరఖాస్తులు కోరిన మహిళా శిశు సంక్షేమ శాఖ

*జూన్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ద్వారా 2024 2025 సంవత్సరానికి జిల్లాలోని దివ్యాంగులకు ఉపకారాలు పంపిణీ చేసేందుకు మహిళా శిశు సంక్షేమ దివ్యాంగుల వయోవృద్ధుల జిల్లా శాఖ దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి జె. జయంతి ఒక ప్రకటనలో తెలిపారు. రిట్రో ఫిట్టెడ్ మోటరైజుడు వాహనాలు, బ్యాటరీ వీల్ చైర్లు, మొబైల్ బిజినెస్, బ్యాటరీ సైకిల్, మినీ ట్రేడింగ్ ఆటో వెహికల్స్, హైబ్రిడ్ బిల్ చైర్ అటాచ్మెంట్, వీల్ చైర్ లాప్టాప్ లు, టాప్స్, ఫోర్ జి ఫోన్లు, ట్రై సైకిల్లు, ఖాళీ పర్సులు, ఆర్టిఫిషియల్ లింక్స్, కచ్చర్స్, వాకింగ్ స్టిక్స్, స్మార్ట్ బ్రెయిలీ బుక్స్, కిడ్స్ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఎం సి ఆర్ చెప్పల్స్ ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అవసరమైన దివ్యాంగులు వెబ్సైట్లో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు జత చేసి ఈనెల 18వ తారీకు లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా కమిటీ ఎంపిక చేసిన వారికి ఉపకరణాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. పూర్తి వివరాలు కొరకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయము హనుమకొండ నందు సంప్రదించ వలసిందిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి జె. జయంతి ఒక ప్రకటనలో తెలియజేశారు.




## ఆర్టీసీ వరంగల్ రీజియన్ పరిధిలోని తొమ్మిది డిపోల నుండి పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీ

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*జూన్ 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్ రీజియన్ పరిధిలోని తొమ్మిది డిపోల నుండి వివిధ పర్యాటక ప్రదేశాలకు పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక టూర్ ప్యాకేజీలతో బస్సులు నడుపుటకు నిర్ణయించడం జరిగింది అని రీజినల్ మేనేజర్ డి. విజయభాను తెలిపారు. వివిధ డిపోల నుండి



ముఖ్యంగా హనుమకొండ నుండి పంచారామాలు, అరుణాచలం, భద్రాచలం ,వేములవాడ, నాగార్జునసాగర్ ,బోగత, రామప్ప, లక్నవరం ,మల్లూరు ఇంకా ఇతర పర్యాటక ప్రదేశాలకు బస్సులు నడపాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి సంబంధించిన పోస్టర్ని సోమవారం రీజినల్ మేనేజర్ కార్యాచీలయంలో రీజినల్ మేనేజర్ దర్శనం విజయభాను ఆవిష్కరించడం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరే షన్స్) కేశరాజు భాను కిరణ్, ఏవో రవీందర, పి ఓ సైదుల, వరంగల్ 1 డిపో మేనేజర్ అర్పిత, వరంగల్ 2 డిపో మేనేజర్ వి. జోష్ణ, హనుమకొండ డిపో మేనేజర్ ధరమ్ సింగ్, ఆర్ ఎం ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు. కావున ప్రయాణికులందరూ ఈ సౌకర్యాలు వినియోగించుకుని వివిధ ప్రదేశాలను సందర్శించవలసిందిగా రీజినల్ మేనేజర్ డి. విజయ భాను ఒక ప్రకటనలో కోరారు. ప్రత్యేక టూర్ ప్యాకేజీల వివరాల కొరకు సంప్రదించవలసిన డిపో మేనేజర్ నెంబర్లు Wl1-9959226047WL2-9959226048Hnk-8977781103Prkl-9959226051Nspt-9959226052Bpl-9959226707Trr-9959226053Mhbd-9959226054Jn-9959226050టూర్ ప్యాకేజీ టికెట్ ధరలు ఈ క్రింది విధంగా ఉన్నట్లు తెలియజేశారు.

| SL.NO | DEPOT | TYPE | TOUR PACKAGE DI | NO. OF DAYS | CHARGE |
|---|---|---|---|---|---|
| 1 | HNK | DLX | Bogatha Water falls | 1 | 515 |
| 2 | WL1 | SL | BDCM-Mallur-Lkvr m-Ramappa | 1.5 | 1000 |
| 3 | WL2 | SL | Pancharamalu | 2 | 2300 |
| 4 | JN | DLX | Palakurthy-Kuravi-Kinnersani-BDCM-Parnashala | 2 | 1000 |
| 5 | PRKL | DLX | Arunachalam | 3 | 2800 |
| 6 | BHPL | SL | Mallur-BDCM-Parna | 1 | 1000 |
| 7 | NSPT | SL | Pancharamalu | 2 | 2300 |
| 8 | TRR | SL | Kuravi-Kinnerasani-BDCM-maredumilli | 2 | 1200 |
| 9 | MHBD | DLX | Pancharamalu | 2 | 1500 |

# ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలని సూచన..

సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలని ఆదేశాలు.

జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పున:ప్రారంభం చేయాలని సూచన.

బడి బాట,ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క.






**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** హైదరాబాద్ నుంచి మంత్రి సీతక్క, సి.ఎస్ కే. రామ కృష్ణారావు లతో కలిసి సోమవారం నాడు బడి బాట,ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాల్లో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణంలో పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. అంగన్వాడీలను బలోపేతం చేయాలని,పండుగ వాతావరణంలో ఈ విద్యా సంవత్సరంలో అంగన్వాడీలను ప్రారంభించాలని అన్నారు. తల్లిదండ్రులను ఆహ్వానించాలని తెలిపారు. వర్షాకాలం వల్ల కూలిపోయే స్థితిలో ఉన్న కేంద్రాలను తక్షణమే వేరొక చోటికి మార్చాలని ఆదేశించారు.అన్ని అంగన్వాడీలలో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్రంలో త్వరలో 1000 అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించనున్నామని అన్నారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసు కుంటున్నామని అన్నారు.గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.సీఎస్ కె.రామకృష్ణా రావు మాట్లాడుతూ,100 శాతం పిల్లలు బడులలో నమోదు కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు.10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చోరువ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు గురించి చర్చించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టరులు ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు.2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొం దించాలని పెట్టుకున్న లక్ష్యం నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్ స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఏకరూప దుస్తుల కుట్టు పనులు చివరి దశకు చేరుకున్నాయని తెలిపారు. పెండింగ్ లో ఉన్న కుట్టు పనులు వేగంగా పూర్తవుతున్నాయని అన్నారు.నవంబర్ నాటికి ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణం పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు విడుదల చేయాలి

ఏఐటియుసి నాయకులు జంపాల రవీందర్

**ములుగు, జూన్ 9, ప్రభాతవార్త :** తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగినది. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభానికి రెండు రోజులే ఉంది, కానీ వంట కార్మికులకు గత సంవత్సరం వంట బిల్లులు, వేతనాలు, కోడి గుడ్ల బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి. మరి ఇప్పుడు వంటలు ఎలా చేయాలో అధికారులు ఆలోచన చేయాలని కోరారు. అలాగే 2023 అక్టోబరు నెల నుండి అల్పాహారం బిల్లులు కూడా పెండింగ్ లోనే ఉన్నాయి అన్నారు. దానితో పాటు రాగి జావ తయారు చేయడానికి గ్యాస్ సిలిండర్ల ఖర్చు చాలా అవుతుంది. ఎలాంటి పారితోషికం లేకుండా తయారు చేయడం ఇబ్బంది కనుక రాగి జావ కు ప్రతీ విద్యార్థికి రూ,,2/ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ 10 వేల వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు వేతనాలు కోడి గుడ్ల బిల్లులు అన్నీ పాఠశాలలు ప్రారంభానికి ముందే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ముత్యాల రాజు, సంఘం జిల్లా అధ్యక్షురాలు సామల రమ, ములుగు,వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, వెంకటాపురం, వాజేడు కన్నాయిగూడెం నుండి,పోరెడ్డి ప్రమీల, గడ్డం భారతి, లక్ష్మి,పి సమ్మక్క, జమున, సుశీల,విజయ, చెంచులక్ష్మి,రమణ, వెంకటలక్ష్మి,రాజ్యలక్ష్మి, రాజకుమారి, పద్మ,షఫియా, జానకీ,జే లక్ష్మి,యం సరోజన, సుమతి, నర్సమ్మ, తులసి, కుమారి, వెంకటరమణ, రమాదేవి,ఫైమా, లావణ్య, నాగమణి,భవాని, సుగుణ, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## వికలాంగుల ఉపకరణాలకు ధరఖాస్తుల ఆహ్వానం

అర్హత కలిగిన వికలాంగులు ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకోవాలన్న జిల్లా సంక్షేమ అధికారి టి.రవి.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** తెలంగాణ ప్రభుత్వం వికలాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో వికలాంగులకు ఉపకరణ సదుపాయాల మంజూరు చేపట్టారని జిల్లా సంక్షేమ అధికారి టి.రవి తెలిపారు.అర్హత కలిగిన వికలాంగులు https://tgobmms.cgg.gov.in ద్వారా తమ దరఖాస్తులు సమర్పించాలని,ధరఖాస్తు సమర్పణకు తేదీ 07062025 నుండి 18062025 వరకు ఆన్లైన్ ద్వారా మాత్రమే అవకాశం ఉంటుం దన్నారు. ప్రతి దరఖాస్తునికి ఒక సదుపాయ ఉపకరణము మాత్రమే మంజూరు చేయబడుతుందన్నారు.ధరఖాస్తుదారులు అవగాహనతో తమ దరఖాస్తు ఆన్లైన్ చేసుకోవాలన్నారు.ఎటువంటి సందేహాలు ఉన్న దివ్యాంగుల హెల్ప్ లైన్ నెంబర్ 155326.లేదా 9550135694 చరవాణి నెంబర్ ద్వారా సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకో వచ్చున్నారు.ఈ సంవత్సరం ములుగు జిల్లాకి కేటాయించిన పరికరాల వివరాలు రెట్రోఫిట్టేడ్ స్కూటీలు 14, బ్యాటరీ వీల్ చైర్స్ 4,మొబైల్ బిజినెస్ బ్యాటరీ ట్రై సైకిల్స్ 6,హైబ్రిడ్ వీల్ చైర్లు 1 ,లాప్ టాప్స్ 5 ,5 జి స్మార్ట్ ఫోన్ 1,ట్రై సైకిల్స్ 2 ,వీల్ చైర్స్ 2, చేతి కర్రలు 7 ,వినికిడి యంత్రాలు 1,స్మార్ట్ కేన్స్ 4, ఎంసి ఆర్ చెప్పల్స్ 4, ములుగు జిల్లాలోని వికలాంగులు ఈయొక్క అవకాశాన్ని వినియోగించు కోవాలని జిల్లా సంక్షేమ అధికారి టి.రవి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రజావాణికి **31** ఫిర్యాదులు .



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త..** జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావులకు విన్నవిస్తూ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో 31అర్జీలు సమర్పించారు. అర్జీదారుల ధరఖాస్తులలో పేర్కొన్న సమస్యల పై క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ రోజు ప్రజావాణి కార్యక్రమంలో 31 ధరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 21, భూ సమస్యలు 04, ఇతర శాఖలకు సంబంధించినవి 06 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత శాఖ అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** నల్గొండ జిల్లాలో నకిరేకల్ మండలం మంగళ పల్లి క్రీడా మైదానంలో ఈనెల 04 నుండి 06 తేదీల్లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో ఉమ్మడి వరంగల్ బాలికల టీం గోల్డ్ మెడల్ , వరంగల్ బాలుర టీం సిల్వర్ మెడల్ గెలుపొందారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సోమవారం తన ఛాంబర్ లో జిల్లా క్రీడల అధికారి తులా రవి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను శాలువతో సత్కరించి అభినందించారు.ములుగు జిల్లా హ్యాండ్ బాల్ క్రీడాకారులు జాడి.రాధిక గోల్డ్ మెడల్, ఎండి, ఇమ్రాన్, జాడి వాసు సిల్వర్ మెడల్స్ ఈ విజయంలో కీలక పాత్ర పోషించారు.ఈ కార్యక్రమంలో ప్రస్తుతంజిల్లా స్పోర్ట్స్ అధికారి సర్దార్ సింగ్ , జూనియర్ అసిస్టెంట్ లావణ్య, కుమారి, హ్యాండ్ బాల్ కోచ్ పర్వతాల కుమారస్వామి,రెజ్లింగ్ కోచ్ సతీష్, సైక్లింగ్ కోచ్ శ్రీరామ్ పాల్గొన్నారు.

# వార్త ఎఫెక్ట్

## ఇందిరమ్మ ఇళ్ళకు డబ్బులు వసూళ్ళు చేస్తే చర్యలు

### నిజమైన పేదలకు ప్రభుత్వ ఫలాలు అందాలి

### పార్టీకి చెడ్డపేరు తెస్తే ఉపేక్షించేది లేదు. సూర్య

**మంగపేట జూన్9, ప్రభాతవార్త** మంగపేట మండలంలో వసూల్ రాజాలు అనే వార్త పత్రికలో వరస కథనాలు వెలువడటంతో మంత్రి సీతక్క కుమారుడు, యువజన కాంగ్రేస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య సోమవారం మంగపేట మండల కేంద్రంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గోని మాట్లాడారు. తెలంగాణాలో 10సంవత్సరాల తర్వాత అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు ఏదైనా న్యాయం చేయాలని, ప్రభుత్వ పథకాలను అందించాలని వచ్చే ఎన్నికల్లో ఓటర్ల వద్దకు వెళ్ళి ఏమి చేశామంటే వారికి ఏమి చెప్పాలని గతంలో వైస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో 108, రాజీవ్ ఆరోగ్య శ్రీ, రైతు ఋణమాఫీ, ఉచిత విద్యుత్ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని ఇంకా అవే పథకాలు చెప్తే ప్రజలు వినరని ఈ 5సంవత్సరాల్లో పేదలకు ఇల్లు, గ్రామాలకు రోడ్లు, రైతులకు భోనస్, రైతుబంధు, పెన్షన్‌లు ఇంకా ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తేనే మళ్ళీ ఓటర్ల వద్దకు వెళ్ళి ఓటు అడగగలుగుతామని సూర్య అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పథకాల్లో మండల కాంగ్రేస్ నాయకులు డబ్బులు వసూళ్ళు చేస్తే ఉపేక్షించేది లేదని పార్టీకి, మంత్రికి నష్టం కలిగే విధంగా వ్యవహరిస్తే ఎంతటి వారినైనా పార్టీ నుండి బయటకు పంపుతామని



తీవ్ర స్థాయిలో ఆయన హెచ్చరించారు. ములుగు జిల్లాలోనే మంగపేట మండలంలో అనేక సమస్యలు ఉన్నాయని ఇక్కడి నాయకులు కూడా పద్ధతి మార్చుకోవాలని నిత్యం ప్రజల్లో ఉండి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆయన సూచించారు.

### విలేకరుల సమస్యలు పరిష్కరిస్తాం.

మంగపేట మడలంలోని విలేకరులుగా పని చేస్తున్న వారికి అనేక సంవత్సరాలుగా ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇల్లు అడుగుతున్నారని అయితే ఆసమస్యను వెంటనే పరిష్కరిస్తానని సంబందిత అధికారులతో మాట్లాడుతానని మంత్రి సీతక్క కూడా విలేకరులకు న్యాయం చేయాలని చెప్పినట్లు సూర్య తెలిపారు. విలేకరుల చికరాల కోరిక త్వరలోనే విలేకురుల సమస్యకు ఓకొలిక్కి వచ్చే వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# ఏటూరునాగారం వార్త

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన పి, ఎ, సి, ఎస్. ఛైర్మన్

### ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ వస్తాయి పన్నాల ఎల్లారెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మంత్రి సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచనల మేరకు... సోమవారం నాడు, పసర గ్రామానికి (53) ఇండ్లు మంజూరు అయినాయి. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిన లబ్ధిదారులు సూడి వెంకటరెడ్డి, భూక్య బద్రు, ఇండ్ల నిర్మాణ పనులను, ప్రారంభించాలని ఆహ్వానించగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి కొబ్బరి కాయ కొట్టి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ వస్తాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళను, వేగంగా నిర్మించుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు, నాలుగు దిశలలో ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందుతుందని, ప్రభుత్వం అందించే సహాయం గురించి అధికారి గాని దళారి నుంచి పైరవి వంటి చేయవలసిన అవసరం లేదని, ఇంటి నిర్మాణ పురోగతి ప్రకారం పారదర్శకంగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఎవ్వరికి ఒక రూపాయి ఇవ్వడానికి వీలు లేదన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సుమలత సక్రు, రాములు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని 4వ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దిన పీఎం నరేంద్ర మోడీ

### బిజెపి దళిత మోర్చా అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత.

**ఏటూరునాగారం రూరల్, జూన్ ౦9, ప్రభాతవార్త :** సోమవారం కన్నాయిగూడెం బీజేపీ మండల అధ్యక్షురాలు దుర్గం సమ్మక్క ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంత్సరాలు పూర్తి చేసుకొని ముందుకు వెళ్తున్న సందర్భంగా బీజేపీ మండల ముఖ్య కార్యకర్తలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత హాజరై మాట్లాడుతూ, భారతదేశం ను 59శాంత్సరాల 145రోజులు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ దళిత బహుజన వర్గాల ప్రజలను ఓటు బ్యాంకు గా మాత్రమే ఉపోయోగించుకొని దేశం సంపాదను దొసుకున్నారని అన్నారు. అదేవిదంగా కేంద్రంలో బీజేపీ 2014 లో అధికారం లోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోడీ దేశ ప్రధాన మంత్రిగా పదవి భాధ్యతలు చేపట్టిన తరవాత ఆదివాసీ దళిత బహుజన మైనార్టీ వర్గాల అభివృద్దే లక్ష్యాంగా సంక్షమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చేశారాని అన్నారు. ఉజ్వల్ గ్యాస్ పథకం ద్వారా ఇంటికో గ్యాస్ ఇచ్చారని స్వచ్ఛ భరత్ స్కీమ్ తో ప్రతి ఇంటి కి మరుగుదొడ్డి నిర్మించారాని అన్నారు. అదేవిదంగా ప్రధాన మంత్రి విశ్వకర్మ ద్వారా నిరుపేదలకు వడ్డీ లేకుండా శిక్షణ తరగతులు నిర్వహించి లక్షరూపాయలు ఇచ్చారని అన్నారు. అలాగే మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి గ్రామం లో సీసీ రోడ్లు డ్రైనేజి కాలవలు ప్రధాన మంత్రి గ్రామీణ ఆవస్ యోజన పథకం ద్వారా 4కోట్ల ఇండ్లు నిర్మించారాని అన్నారు. అదేవిదంగా ములుగు జిల్లాకు



950కోట్ల రూపాయలతో గిరిజన యూనివార్సిటీ ఇచ్చారని అలాగే ములుగు జిల్లా పాలపేట రామప్ప దేవాలయం కు యూనిస్కో గుర్తింపు ఇచ్చిందన్ఞిఅన్నారు. అదేవిదంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ప్రపంచం లో నాల్గవ అతిపెద్ద ఆర్థిక అభివృద్ధి కలిగిన దేశాంగా తీర్చి దిద్దరిని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు కుమ్మరి సత్యం, యువ మోర్చా అధ్యక్షులు తిప్పనపల్లి సతీష్, ప్రధాన కార్యదర్శులు రాశాల శ్రీకాంత్, కావేరి ఆనంద్, కావేరి సుమన్, సునార్కని లక్ష్మయ్య, కావేరి నాగేశ్వర్ రావు, సాల్లూరి రంజిత్, సునార్కని దుర్గయ్య, బేడిక లక్ష్మణ్, జనగాం శినేశ్వరావు, దుర్గం గంగ, మున్వర్, దుర్గం రాజకుమార్ తదితరరులు పాల్గొన్నారు.

## పందికుంట ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ లో తనిఖీ

...ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,



ములుగు జిల్లాలోని జేడి మల్లంపల్లి మండలంలోని పందికుంట ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ పొందేందుకు జరుగుతున్న,ఎక్సటర్నల్ అసెస్మెంట్ కార్యక్రమాన్ని జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ సందర్శించినారు. ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పందికుంట సెంటర్ లోని గదులను, మందుల నిల్వలను, రిజిస్టర్లను, ఐఇసి మెటీరియల్ పోస్టర్లను పరిశీలించి, మాట్లాడుతూ జాతీయ నాణ్యత ప్రమాణాల సర్టిఫికెట్ ను పొందితే ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పందికుంట సెంటర్ లో, మోలిక సదుపాయాలు మెరుగవుతాయని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని, దానితో పాటు అవసరమైన మందులు ఎక్కువగా వస్తాయని, దానితోపాటు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ కు ఆరోగ్య సేవలకు వచ్చే రోగి యొక్క ఆరోగ్య భద్రత పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నాగ అన్వేష్ డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ శరత్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ నందకిషోర్, జితేందర్, సాయి చంద్, ఆర్.బి.ఎస్.కె వైద్యాధి కారులు మల్లికార్జున్, సబ్ యూనిట్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, ఫార్మసీ ఆఫీసర్స్ వినోదర్, స్వామి, సూపర్వైజర్స్ దేవేందర్,దేవమ్మ ఆరోగ్య కార్య కర్తలు దేవమ్మ, నాగరాణి ,వెంకన్న,హరి,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## నరేంద్రమోడీ నేతృత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యం

### భారతదేశం ఆర్థిక రంగంలో అభివృద్ధి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు చక్రవర్తి

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం :** నరేంద్ర మోడీ నేతృత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని ,పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని, భారతదేశం ఆర్థిక రంగంలో అభివృద్ధి చెందిందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి అన్నారు.మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆద్వర్యంలో శ్రీ నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కార్యశాల నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ గారు మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో సేవా సుపరిపాలన సంక్షేమ లక్ష్యంతో అధికారం చేపట్టిన కేంద్ర ప్రభుత్వం 11 సంవత్సరాల కాలాన్ని పూర్తి చేస్తుందని అన్నారు 11 సంవత్సరాల కాలంలో పేద ప్రజల సంక్షేమం మధ్య తరగతి ప్రజల ఆకాంక్షలు మహిళా సాధికారత రైతు అనుకూల విధానాలు అమలు విద్యారంగంలో సంస్కరణలు యువతకు ఉపాధి కల్పన సామాజిక న్యాయంతో పాటు దేశంలో అన్ని రంగాల ప్రాంతాల సమాన అభివృద్ధికై శ్రీ నరేంద్ర మోడీ ప్రభుత్వం అంకితభావంతో పనిచేసిందని అన్నారు. మన తెలంగాణ సమగ్ర అభివృద్ధికి కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తూ సుస్థిరమైన ప్రోగతి కోసం కేంద్ర ప్రభుత్వం నిరంతరము కృషి చేస్తుంది 2014లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో సానుకూలమైన మార్పుల కోసం అవసరమైన సహాయ సహకారాలను అందిస్తూ అన్ని రకాలుగా అండగా నిలుస్తుంది 2014 నుంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం చేసిన ఖర్చులు దాదాపుగా 11 లక్షల కోట్లకు పైగానే అని అన్నారు విద్యా వైద్య రంగాలలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం సముచితమైన స్థానం ఇస్తూ అదేవిధంగా వివిధ సంక్షేమ పథకాల కోసం కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఆర్థికపరమైన లోటు తీర్చింది అని అన్నారుప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలకు నిష్పక్షపాతంగా అందరికీ అందించడం జరిగినది ఎన్నో అభివృద్ధి పథకాలు ఇలాంటి అవినీతికి తావు లేకుండా రూపొందించడం జరిగిందన్నారుప్రస్తుతం ప్రపంచ దేశాలలో మన భారతదేశం నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది దీనికి కారణం కేవలం శ్రీ నరేంద్ర మోడీ గారి వల్లనే సాధ్యం అయినది అని అన్నారు.ఈ కార్యక్రమం లో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు బావిలాల జనార్ధన్ ఈ కార్యశాల కన్వీనర్ ఎర్రళ్ల ఎల్లయ్య మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇక మహాలక్ష్మి మహిళా మండల అధ్యక్షురాలు పలకగంగ మండల ప్రధాన కార్యదర్శిలు కందడి ఎలేందర్ కర్ని సంపత్ మండల ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి దుర్గం దుర్గారావు మాజీ మండల అధ్యక్షులు గాడి చర్ల రాజశేఖర్ మండల నాయకులు గడ్డం శ్రీధర్ మండల బీజేవైఎం అధ్యక్షులు పెయ్యల రాకేష్ బీజేవైఎం ఓబిసి మండల అధ్యక్షులు కందకట్ల రమే షామండల ప్రధాన కార్యదర్శి బోడరాజు లొట్ట పిట్టల అజిత్ బూత్ అధ్యక్షులు అల్లి లోకేష్ ననుబోతుల మనోహర్ ఇర్సవడ్ల జగన్ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# బయ్యారం మెయిన్‌రోడ్డు ట్రాఫిక్ సమస్య తీరేదెప్పుడు

బయ్యారం,జూన్9,(ప్రభాతవార్త):

బయ్యారం మండలకేంద్రంలో ఇటీవల కాలంలో ట్రాఫిక్ సమస్య వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారిందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకొని డ్రైనేజీలు ఉన్నా డ్రైనేజిని దాటుకొని ప్రధాన రహదారికి ప్రక్కనే వ్యాపారులు సిమెంట్ రేకులు, డ్రమ్ములు, కరెంట్ పైపులను రోడ్డుపైనే వేసుకొని వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న షాపు యజమానులు షాప్ ముందు స్థలంలో ఫుట్‌పాత్‌లపైన వ్యాపారం చేసే వారికి కిరాయికి ఇస్తూ రోడ్డును మరింత ఇరుకుగా మారుస్తున్నారు. ఇల్లందు-మహబూబాబాద్ ప్రధాన రహదారిని నేషనల్ హైవేగా ప్రకటించినా ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడంలేదని ప్రయాణికులు వాపోతున్నారు. బస్టాండ్ సెంటర్లో వాహనాలు పార్కింగ్ చేద్దామన్నా ఫుట్‌పాత్‌పై వ్యాపారాలు చేసే వారు వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు సమాచారం. అధికారులు ట్రాఫిక్



సమస్యపై దృష్టి సారించడం లేదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. రామాలయం సెంటర్ నుండి జగ్గతండా సంత రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డంగా పెట్టి ద్విచక్ర వాహనాలు, తోపుడుబండ్లు, కూరగాయాల వ్యాపారాలు చేసుకునే వారు, ఫ్రూట్స్ షాప్, పాన్‌షాప్ తదితర షాపుల వారు రోడ్డుపైనే తమ వ్యాపారాలను కొనసాగిస్తూ ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి మెయిన్‌రోడ్డుపై వ్యాపారాలు చేసే వారికి కొత్తపేట-గంధంపల్లి సంతను వేరే చోటకు మార్చినట్లు మండలకేంద్రంలో కూడా వ్యాపారులకు వేరే దగ్గర స్థలాన్ని చూపించి బయ్యారం మెయిన్‌రోడ్డుపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. మండలకేంద్రంలో ప్రధాన బ్యాంకుల వద్ద పార్కింగ్ స్థలం లేక బ్యాంకు ఖాతాదారులు తమ వాహనాలను రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఏది ఏమైనా రోడ్డుపై వెళ్లే వాహనాలు అదుపుతప్పి మనుషులకు ఎలాంటి ప్రమాదాలు జరుగకముందే సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకురావాలి

## -విద్యార్థుల సంఖ్యను పాఠశాలల్లో పెంచాలి

## -జిల్లా కలెక్టర్ సత్యశారద

నల్లబెల్లి, జూన్ 9, (ప్రభాతవార్త)

ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తీసుకొచ్చి ఆ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సత్యశారద పేర్కొన్నారు. మండలంలోని నందిగామ, కన్నారావుపేట గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఉపాధ్యాయులతో పాటు ఈ రెండు గ్రామాలలో ఆమె పాదయాత్ర చేసి గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలల విశిష్టత సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను



కాపాడుకోవడం మనందరి బాధ్యతని అనుభవం, అంకితభావం, అర్హత గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను బోధిస్తారని ఆమె తెలిపారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందన్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు గ్రామస్తుల సహకారంతో పాఠశాల ప్రారంభం అయ్యే నాటికి విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఏకరూప దుస్తులు టెక్స్ట్ నోట్ బుక్స్ పాఠ్యపుస్తకాలు, ఉచితంగా అందిస్తుందని ఈ సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగ పర్చుకొని పిల్లల ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేయాలని ఆమె పేర్కొన్నారు. కన్నారావుపేట ప్రాథమిక పాఠశాలకు వెంటనే చుట్టు గోడ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని ప్రధానోపాధ్యాయున్ని ఆమె ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించిన ఆమె కేంద్రం నిర్వాహణకు సంబంధించి గది సక్రమంగా లేనందున పాఠశాలలోని ఒక గదిని అంగన్‌వాడి కేంద్రానికి ఏర్పాటు చేయాలని ప్రధానోపాధ్యాయున్ని ఆదేశించారు. జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్, తహసీల్దార్ ముప్పుకృష్ణ, ఎంపిడివో నర్సింహ మూర్తి, మండల విద్యాధికారి అనురాధ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు

మరిపెడ,జూన్9,(ప్రభాతవార్త):

అర్హులైన నిరుపేదలందరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు చేపట్టిన భూమిపూజ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గానికి 3500ఇళ్లు మంజూరు కాగా మరిపెడ మండలానికి 900ఇళ్లు వచ్చినట్లు తెలిపారు. ఒక్కో లబ్దిదారునికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇళ్లు మంజూరైన వారు ఆలస్యం చేయకుండా సకాలంలో ఇళ్లు పూర్తిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బొమ్మరెడ్డి శ్రీలక్ష్మి, సీనియర్ పాత్రికేయులు జిన్న లచ్చయ్య, కారోబార్ అలువాల యాదగిరి, గ్రామస్థులు జినక ఉపేందర్, నాగయ్య, వెంకన్న, ఎల్లయ్య, ఏకయ్య, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన మాజీ వార్డ్ కౌన్సిలర్

నర్సంపేట, జూన్ 9, (ప్రభాతవార్త



నర్సంపేట 14వ వార్డులోని తమిళనాడుకు చెందిన రాములు అనే వ్యక్తి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి 5వేల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్ అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ మహమ్మద్ బాబా, 13వ వార్డు శ్రీరామోజు మురళీ, గుడికందుల వీరన్న, చెందు, నరేష్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ప్రజావాణి సమస్యల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ద వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ద చూపాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా, సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని, దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసినట్లు తెలిపారు. ప్రజావాణిలో 22 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ప్రధాన ఉద్దేశం ప్రజల ఫిర్యాదులను స్వీకరించి త్వరితగతిన పరిష్కారం చేయడమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ ౖ, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ శిక్షణ అధికారుల బృందం పర్యటనను విజయవంతం చేయాలి

## జయశంకర్ భూపాలపల్లి

## జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ టిఎస్ దివాకర

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

2024 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ శిక్షణా అధికారుల బృందం జయశంకర్ భూపాలపల్లి జిల్లా సందర్శనకు వస్తున్న సందర్భంగా పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఇంచార్జ్ కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. డా. ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ తెలంగాణ, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, 2024 బ్యాచ్‌కు చెందిన తెలంగాణ క్యాడర్ ఐఏఎస్ అధికారులు శిక్షణలో భాగంగా ఐదుగురు అధికారులు 2025 మే 5వ తేదీ నుండి జూన్ 22వ తేదీ వరకు శిక్షణలో ఉన్నారని అట్టి శిక్షణలో భాగంగా జిల్లాలో ఈ నెల 11, 12 తేదీల్లో మన జిల్లాకు రానున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో 2025 జూన్ 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు "తెలంగాణ దర్శన్" కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం కింద అధికారులు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పలు పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాలను సందర్శించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే అధికారులు..:సౌరభ్ శర్మ, భద్రాద్రి కొత్తగూడెం, సలోని ఛబ్రా, ఆదిలాబాద్, హర్ష చౌదరి, వికారాబాద్, కెరోలిన్ చింగ్తియనమావి, నిజామాబాద్, కోయ్యాడ ప్రణయ్ కుమార్, నారాయణపే సందర్శనలు ప్రదేశాలు...పాండవుల గుట్ట,సింగరేణి బొగ్గు గనులు (ఓపెన్ కాస్ట్ మరియు అండర్‌గ్రౌండ్), ఎన్టీపీపీ, శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం, కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కావల్ వన్యప్రాణి సంరక్షణ ప్రాంతం, జన్నారం పునరావాస గ్రామాలు, ఎస్ఆర్ఎ స్పీ, నిజామాబాద్, బాసర ఆలయం మరియు ఐఐటి బాసర. ఈ సందర్భంగా డా. కందుకూరి ఉషారాణి, కోర్సు డైరెక్టర్ మరియు వి. శ్రీనివాస్, నోడల్ అధికారులు శిక్షణార్థులతో పాటు పర్యటనలో పాల్గొంటారని తెలిపారు. పోలీస్, సింగరేణి జనరల్ మేనేజర్, చీఫ్ ఇంజనీర్, కెటిపిపి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఐ అండ్ క్యాడ్ ఇరిగేషన్ డివిజన్, మహదేవ్‌పూర్। !! ॥, కార్యనిర్వహణాధికారి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయం, కాళేశ్వరం, మేనేజర్, హరిత హోటల్, కాళేశ్వరం, తహశీల్దార్లు రేగొండ, భూపాలపల్లి మరియు మహదేవపూర్ అధికారుల పర్యటనకు అనుగుణంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖాధికారులకు ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ సూచించారు.

# వార్త కథనానికి కదిలి వచ్చిన కలెక్టర్

**తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన;; వైద్య సేవలను అందించాలి**

**మెనూ ప్రకారం బాలింతలకు పౌష్టిక ఆహారం (డైట్) అందించాలి**

**పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలి**

**వార్త కథనానికి స్పందన**

**స్పందించిన జిల్లా బాస్**

**వార్త దినపత్రికకు కృతజ్ఞతలు తెలిపిన సి కె ఎం దవాఖాన గర్భిణులు,బాలింతలు**

*,వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గత మంగళవారం వార్త దినపత్రికలో ప్రచురించిన నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్న కథనానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద స్పందించారు.ఆసుపత్రి పరిశీలనకు ఆమె స్వయంగా రంగంలోకి దిగారు..ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వై సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా వెంటనే ఆదేశించారు. వరంగల్ లోని సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ఆకస్మికంగా సందర్శించి ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్ లతో పాటు పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. సాధారణ ప్రసావాలు పెంచాలని అన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు.శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరచాలని, సెప్టిక్ ట్యాంక్ వేగవంతంగా శుభ్రం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాలింత పళ్ళెంలో భోజనాన్ని గమనించిన కలెక్టర్ మెనూ పాటించక పోవడం పై వార్డు ఇంచార్జి స్టాఫ్ నర్స్, ఇంచార్జి డైటీషియన్, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెమో జారీ చేయాలని ఆర్ ఎం ఓ ను ఆదేశించారు.అన్నపూర్ణ భోజనం క్యాంటీన్ ను ఆసుపత్రి బయటకు మార్చాలని ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆర్ ఎం ఓ లు డాక్టర్ మురళి, డాక్టర్ రమేష్, ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ స్వరూప,డాక్టర్ సృజన, కుమార్ , వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సమిష్టి కృషితో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన..

**జూన్ పదిహేను వరకు జిల్లాలో పారిశ్రామిక, పని ప్రదేశాల్లో స్పెషల్ డ్రైవ్..ర్యాలీ,**

**అవగాహన సదస్సు ఏర్పాటుచేసిన ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు**

*వరంగల్ క్రైం జూన్ 9 ప్రభాతవా*

ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమిష్టికృషి, సమన్వయంతో బాల కార్మికు వ్యవస్థ నిర్మూలన సాధ్యపడుతుందని వరంగల్ జిల్లా చైర్ పర్సన్ వసుధ అన్నారు.తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలమేరకు జిల్లాలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జూన్ 9 నుండి 15వరకు ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంపై సోమవారం రంగశాపేట్ లేబర్ అడ్డా వద్ద వివిధ శాఖల అధికారులతో సమన్వయం తో జిల్లా బాలల పరిరక్షణ అధికారి శ్రీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు స్పెషల్ డ్రైవ్ టీమ్ నిబంధనల ప్రకారం జిల్లాలోని పారిశ్రామిక ప్రాంతాల్లో, షాపుల్లో, ప్రమాదకర ప్రాంతాల్లో కార్మిక శాఖ,జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కార్మిక శాఖ, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ పోలీస్ యూనిట్ చైల్డ్ హెల్ప్ లైన్, షేర్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని అన్నారు. అనంతరం మాజీ సి డబ్ల్యూ సి చైర్ పర్సన్ మండల పరశురాములు మాట్లాడుతూపద్నాలుగు సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాల కార్మిక నిర్మూలన చట్టం ప్రకారం సంబంధిత యజమానులపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని అన్నారు. పద్దెనిమిది సంవత్సరాల లోపు బాల బాలికలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే బాలల న్యాయ చట్టం ప్రకారం యజమానులపై కేసులు నమోదు చేయాలని సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి రాజమణి స్పెషల్ డ్రైవ్ విజయవంతం కోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సాధ్యమవుతుందని, రోజు వారీ నివేదికలు కార్మిక శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో సేకరించి నివేదికలు అందజేయాలని అన్నారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రంగశాపేట్ లో ర్యాలీ, అనంతరం లేబర్ అడ్డా వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ ప్రొటాక్షన్ ఆఫీసర్ రాజు, సోషల్ వర్కర్ పద్మాలత,సురేష్. చైల్డ్ లైన్, మోనిక, కల్పఏహెచ్టియూ ఎస్ఐ పీ ఫిలిప్ రాజ్, ఏ ఎ ఐ భాగ్యలక్ష్మి శ్రీ షేర్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ టి శిరీష,ప్రతినిధులు ప్రశాంతి, కల్పనా, గాయత్రి, ప్రభాకర్ పాల్గొన్నారు




# సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు సిద్ధంకావాలి

*గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త*

ఈ వర్షాకాలం సీజన్‌లో కాలానుగుణంగా వచ్చే వ్యాధులను ఎదుర్కొనేందుకు అన్ని లైవ్ డిపార్ట్‌మెంట్స్ యంత్రాంగం సిద్ధంగా ఉండాలని, మెడికల్ సిబ్బందికి సహకరించాలని మండలంలోని అయోధ్యాపురం వైద్యాధికారిణి యమున కోరారు. సీజనల్ వ్యాధులపై మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల టాస్క్‌ఫోర్స్ సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామాలలో మురికి కాలువల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమల నియంత్రణకు పాటు పడాలని కోరారు. పాడుబడ్డ బావులను గుర్తించి వాటిని మట్టితో పూడ్పించాలన్నారు. అన్ని గ్రామాలలోని మంచినీటి సరఫరా ఓహెచ్ఎస్ఆర్‌లను శుభ్రం చేయించాలని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేయించాలని కోరారు. వర్షాకాలంలో ప్రణాళికాబద్ధంగా నిర్వహించే ప్రత్యేక వైద్యశిబిరాలకు అన్ని శాఖలు సమన్వయంతో సహకరించాలని కోరారు. గ్రామాలలో ఇళ్ల పరిసరాలు శుభ్రంగా ఉంచుకునే విధంగా, పిచ్చి మొక్కలు తొలిగించే విధంగా ప్రజలకు అవగాహన కలిగించాలని, దోమల నివారణకు తోడ్పడాలని కోరారు. అదే విధంగా టిబి అభియాన్ ముక్తభారత్ వంద రోజుల కార్యక్రమం గురించి కూడా సమావేశంలో సమీక్షించారు. ఈ టాస్క్ ఫోర్స్ టీం సమావేశంలో తీగలవేణి పిహెచ్‌సి వైద్యాధికారి రాంబాబు, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ, ఎంసిహెచ్ఎంఓ షేరాజ్, పంచాయతి కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.






# అటవీ గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటుకు వినతి

*గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త*

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న మట్టెవాడ, ఊట్ల, నేలవంచ గ్రామాలకు చెందిన సెల్‌ఫోన్ వినియోగదారుల సౌకర్యార్థం అక్కడ బిఎస్ఎన్ఎల్ టవర్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని



మండలానికి చెందిన బిజెపి నాయకుల ఆధ్వర్యంలో జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం ఆయనను కలిసిన నాయకులు సెల్‌టవర్ ఏర్పాటు గురించి వినతిపత్రం అందజేసారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన హుసేన్‌నాయక్ వెంటనే బిఎస్ఎన్ఎల్ అధికారులతో మాట్లాడి టవర్ మంజూరు చేయించినట్లు బిజెపి నాయకులు తెలిపారు. హుసేన్‌నాయక్‌ను కలిసిన వారిలో మాజీ ఎంపిపి చెల్పూరి వెంకన్న, మాజీ జెడ్పీటీసి నాయిని ధర్మారెడ్డి, బిజెపి నాయకుడు రాంబాబు, సోము, మదన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఉపకరణాల కొరకు ధరఖాస్తు చేసుకోవాలి

*గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త*

జిల్లాలో అర్హత గల దివ్యాంగులు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఉపకరణాలు పొందేందుకు ధరఖాస్తులు చేసుకోవాలని విహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి రుద్ర తిరుపతి కోరారు. కులం, ఆదాయం, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు జిరాక్సు ప్రతులు, దివ్యాంగుడిగా చూపే పాస్‌పోర్టుసైజ్ ఫోటోతో స్థానిక మీసేవా కేంద్రాల్లో ఈనెల 18లోపు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ముగ్గు పోసుకున్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో

*పర్వతగిరి, జూన్ 9, ప్రభాతవార్త*

పర్వతగిరి పట్టణ కేంద్రంలో సోమవారం ముగ్గులు పోసుకున్న ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ పరిశీలించి లబ్దిదారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ కార్యదర్శి మాధవుడు కారోబార్ మేడిశెట్టి కరుణాకర్, కంప్యూటర్ ఆపరేటర్ షబానా, సురేష్, బాసాని రామాస్వామి, బాసాని రామాస్వామి, బాసాని సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం

**జనగామ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :**
హిందూ సామాజ్య నిర్మాణకర్తగా ఛత్రపతి శివాజీ మహారాజ్ నిలుస్తారని, హిందువుల స్వేచ్ఛ, స్వాభిమానికి హిందూ సామ్రాజ్య దినోత్సవం ప్రతీక అని మోహనకృష్ణ భార్గవ అన్నారు. సోమవారం జనగామ జిల్లా కూడలిలోని శివాజీ చౌక్ వద్దగల శివాజీ విగ్రహం వద్ద హిందూ సామ్రాజ్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివాజీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి, వీర శివాజీ, భారత్ మాతాకీ జై అంటూ హిందూ ఏకతా నినాదాలు చేసారు. విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు పాశం శ్రీశైలం, సభ్యులు ఉల్లెంగుల రాజు, చిలువేరు హర్షవర్ధన్, కుందారపు బైరునాథ్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, రాఖేష్, మాసరాజు,



అంబటి బాలరాజు, సంపత్ గౌడ్ తదితరులు పాల్గొని శివాజీ విగ్రహానికి పుష్పాలు సమర్పించారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ మాట్లాడుతూ జ్యేష్ఠ మాస శుద్ధ త్రయోదశి రోజున శివాజీ మహారాజ్ క్షత్రియులందరికీ అధిపతిగా, హిందూ సామ్రాజ్య నిర్మాణ కర్తగా, సనాతన ధర్మ పరిరక్షకుడిగా, ఛత్రపతిగా బిరుదాంకితుడై పట్టాభిషిక్తుడు అయ్యారని. నాటి నుండి నేటి వరకు ప్రతీ సంవత్సరం ఈ తిథిని హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. కిరాతక పాశ్చాత్య పాలకుల నుండి విముక్తికి, మన దేశం, స్వరాజ్యం, హిందువుల స్వేచ్ఛ, స్వాభిమానానికి సంకేతమని, హిందువుల సంఘటిత శక్తికి, చైతన్యానికి ప్రతీకగా ఈ వేడుక నిలుస్తుందని అన్నారు. పాశం శ్రీశైలం మాట్లాడుతూ మన పూర్వీకుల పోరాటాలు, త్యాగాల ఫలితమే నేటికి హిందువుల ఉనికికి కారణమని, ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందువులకు నిత్యస్మరణీయుడని, హిందూ సామ్రాజ్య నిర్మాణంలో ఆయన కృషిని కొనియాడారు. వారి స్ఫూర్తిగా హిందూ సమాజ నిర్మాణానికి కృషిచేయలని అన్నారు.

# విద్యుత్ అధికారులపై కొమ్మూరి గరం..

## - ముందు విద్యుత్‌లైన్ తీసేయండి.. ఎక్కడికైనా వస్తా..



**బచ్చన్నపేట, జూన్ 9 ప్రభాతవార్త :**
ప్రమాదంగా ఉన్న విద్యుత్ లైన్ ముందు తీసేయండి ఎక్కడికైనా నేను వస్తా అంటు విద్యుత్ అధికారులపై డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. మండలంలోని చిన్న రామచర్ల, గోపాల్ నగర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం 11కెవి విద్యుత్ షాక్‌తో ఒకరు మృతి చెందారు. గతకొన్ని సంవత్సరాలుగా వర్షాలు వచ్చినప్పుడు ఇంటికి ఎర్త్ రావడం, కరెంటు వైర్లు తెగిపడడం లాంటివి జరగడంతో ప్రజలు ఆందోళనలకు గురవుతున్నారు. ఈ విషయాన్ని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో వారు ఏఈ, ఈడిలతో చరవాణిలో మాట్లాడారు. ఆరులక్షల ఇరవై రెండు వేల రూపాయలు ఎస్టీమేట్ స్టేట్మెంట్ ఇవ్వడం జరిగిందని ఆ డబ్బులు కడితే అట్టి కరెంటు లైన్‌ను తొలగించడం జరుగుతుందని వారు తెలియజేశారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బుడగజంగాలు, బహుజనులు అంత డబ్బును ఎట్లా కడతారు వారు పేదవారు. పేద ప్రజలు అంత డబ్బును చెల్లించలేరు కాబట్టి ఆడబ్బులను ప్రభుత్వ నిధులతో విద్యుత్తు లైను తొలగించాలని, ప్రజలు చస్తుంటే మీకు డబ్బులు కట్టలనా అని వారిపై గరం అయ్యారు. రెండు నెలలలో విద్యుత్ లైన్ తొలగించాలని ఎక్కడికైనా సరే నేను వస్తానని వారికి తెలియజేశారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ ప్రజలు కొమ్మూరి ప్రతాపరెడ్డి ప్రజల నాయకుడని కొనియాడారు. ఈ సందర్భంగా గోపాల్ నగర్ గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే నిరుపేదల ఇంటికల నెరవేరింది

**బచ్చన్నపేట, జూన్ 9 ప్రభాతవార్త :**
ఎన్నో ఏండ్లుగా నిరుపేదలు ఎదురుచూస్తు, వారి సొంత ఇంటికలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవేర్చబోతుందని జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా పోచన్నపేట, చిన్నరామచర్ల, గోపాల్‌నగర్, బచ్చన్నపేట, అలింపూర్ గ్రామాలలో నిరుపేద లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ డిసిసి అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే



పేదల ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేసే ఏకైక ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు నిరంతర ప్రక్రియ అని, నేడు ఇండ్లు రాని వాళ్లకు మళ్లీ ఇండ్లు వస్తాయని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు నల్ల నాగుల శ్వేతా వెంకన్న, శివరాజ్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెరుపు బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, మండల నాయకులు జంగిటి విద్యనాథ్, జిల్లా సందీప్, మసూద్, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదల మల్లారెడ్డి, బాలకిషన్, పిన్నింటి నారాయణరెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మీ, ఇజ్జగిరి రాములు, ఆరుగొండ పరశురాములు, మాసాపేట రవీందర్ రెడ్డి, చెరుకురి శ్రీనివాస్, అంబాల ఆగయ్య, శ్రీనివాస్ రెడ్డి గ్రామశాఖ అధ్యక్షులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీకి మంత్రిపదవి కేటాయించాలి

**జనగామ, జూన్ 9 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ముస్లిం మైనార్టీలను గుర్తించడలేదని టీపీసీసీ మైనార్టీ వైస్‌చైర్మన్ మహ్మద్ జమాల్‌షరీఫ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చి పదహారు నెలలైనా కానీ ఏ ఒక్క ముస్లిం మైనార్టీ నాయకుడికి రాష్ట్ర మంత్రి పదవి ఇవ్వలేదని, ముస్లిం మైనార్టీల ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ ముస్లింలకు న్యాయం చేయడంలేదన్నారు.. ఓట్లువేసి గెలిపించిన మైనార్టీలకు న్యాయం చేయడంలేదన్నారు. అదేవిధంగా నామినేట్ పదవుల్లోకూడా ముస్లింమైనార్టీలకు ఎక్కువ శాతం అవకాశం కల్పించాలని, తెలంగాణ ప్రభుత్వంలో ముస్లిం వ్యక్తికి త్వరగా మంత్రి పదవి కేటాయించాలన్నారు. ఈవిషయమై ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ, సోనియాగాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్‌కు విజ్ఞప్తిచేసినట్లు జమాల్‌షరీఫ్ తెలియచేశారు. కార్యక్రమంలో మౌలానా అన్సార్, ఇక్బాల్, రిజ్వాన్,బురాన్, యాజదాని తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**నర్మెట, జూన్ 9 ప్రభాతవార్త :**
తమ పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల పంచాయతి కార్యదర్సులు సోమవారం ఎంపీడీవో బోడపాటి అరవింద్ చౌదరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని పంచాయతీ కార్యాలయంతో పాటు ట్రాక్టరు, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి వసతులకు అవసరమైన నిధులను విడుదల చేయాలని ఇతర జిల్లాలలో సిబ్బందికి జారీ చేసిన సోకాజు నోటీసులు వెంటనే ఉపసంహారని, ఓపిఎస్ పంచాయతీ కార్యదర్శులు జిపిఎస్‌గా కన్వర్ట్ చేసి ఓపిఎస్ పూర్తిగా రద్దు చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల యొక్క నాలుగు సంవత్సర కాలాన్ని సర్వీస్ పరిగణించాలని వారు కోరారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు దామర వంశీ, కందగట్ల శ్రీధర్, యాకూబ్, రిజ్వాన్, సాంబయ్య, శ్రీకాంత్, నరేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## జనగామ వార్త



# కన్యకాపరమేశ్వరి ఆలయం సందర్శించిన శిక్షణ ఐఏఎస్ అధికారులు

**రఘునాథపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి మండలంలో శిక్షణ ఐఏఎస్ అధికారుల బృందం ఉషా నేతృత్వంలో కొయ్యాడ ప్రణయ్, సౌరబ్ శర్మ, హరీష్ చౌదరి, క్యారలీన్,



సలోని సోమవారం స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయానికి చేరుకోగా తాహసిల్దార్ ఎండీ మోసిన్ ముస్తాబా పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. అనంతరం కన్యక పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. ఆలయంలో ఆలయ ధర్మకర్త ఎల్బిబి చైర్మన్ లగిశెట్టి బిక్షపతి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్, ట్రైన్ ఎస్ఐ సోనీ, పోలీస్ సిబ్బంది, కొయ్యడ లక్ష్మీప్రభాకర్, మాజీ సర్పంచులు కొయ్యడ మల్లేష్, ముప్పిడి శ్రీధర్, భాను సూర్య, భారత రమేష్ నాయక్, నాగభూషణం, దర్శన్ రవి తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ ఇవ్వమన్నందుకు ఇనుపరాడ్లతో ఇరువురిపై దాడి..

**నర్మెట, జూన్ 9 ప్రభాతవార్త :**



ఇనుపరాడ్డుతో ఇరువురిపై దాడి చేసిన ఘటనలో ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘటన నర్మెట మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. నర్మెట ఎస్ఐ నైనాల నాగేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నర్మెటకు చెందిన వంగపల్లి రాజు, బండి శ్రీనివాస్ బైక్పై తరిగొప్పుల మండలం పోతారం గ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో ఇదే దారిలో అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన గాలి రవి కుమారుడు మట్టిలోడుతో ట్రాక్టర్ నడుపుకుంటూ వెళ్తున్నాడు. వెనుకాల వెళ్తున్న ద్విచక్రవాహనంపై మట్టి పడటంతోపాటు సైడ్ ఇవ్వకపోవడంతో ట్రాక్టర్ను ఓవర్ టేక్ చేసి డ్రైవర్ను ప్రశ్నించారు. దీంతో గాలిరవితో పాటు ఆయన కుమారుడు బైక్పై వెళ్తున్న వంగపల్లి రాజు, బండి శ్రీనివాస్‌పై ఇనుప రాడ్లతో ఇద్దరు దాడి చేశారు. దీంతో రాజు పక్కటెముకలు, శ్రీను తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని వెంటనే స్థానికులు ఆస్పత్రికి తరలించారు. వంగపల్లి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా పేర్నె ఉషారవి

**రఘునాథపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :**
మహిళా కాంగ్రెస్ రఘునాథపల్లి మండల అధ్యక్షురాలిగా మాజీ ఎంపిటిసి పేర్నె ఉషారవి నియామకం అయ్యారు. సోమవారం జనగామ జిల్లా మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు సునీతరావు హాజరయ్యారు. మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షుల ఎన్నికలలో భాగంగా పేర్నె ఉషారవికి మరొకసారి రఘునాథపల్లి మండల, కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలుగా పనిచేసే అవకాశం కల్పించిన నేషనల్ మహిల కాంగ్రెస్ ప్రెసిడెంట్ అల్కలాంబకీ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావుకి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరకి, వరంగల్ పార్లమెంట్ ఎంపీ కడియం కావ్యకి, ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు అందరికీ ఉషారవి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు



# మిని స్టేడియంలో ముగిసిన కబడ్డీ,రెజ్లింగ్ శిక్షణ శిబిరాలు

నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త

నర్సంపేట మిని స్టేడియంలో కబడ్డీ,రెజ్లింగ్ శిక్షణ శిబిరాలు ముగిశాయి.తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ వరంగల్ అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని వరంగల్ జిల్లా టివిఎల్ సత్యవాణి ఆధ్వర్యంలో కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్,రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్ శిక్షణలో మిని స్టేడియం నర్సంపేటలో మే 1వ తేదీ నుండి కొనసాగుతున్న వేసవి కబడ్డీ,రెజ్లింగ్ శిక్షణ శిబిరాలు సోమవారంతో ముగిశాయి.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్,ప్రొఫెసర్ ఇన్ ఫజికల్ ఎడ్యుకేషన్ ఎస్సార్ యూనివర్సిటీ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని ప్రతిరోజు శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు మెడల్స్ మరియు అల్పాహారాన్ని



అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నర్సంపేట ప్రాంతంలో క్రీడాకారులను అభివృద్ధి చేయాలనే ధ్యేయంతో మిని స్టేడియం నర్సంపేటను అభివృద్ధి చేయాలన్న కృషితో నర్సంపేట మిని స్టేడియంలో గత కొన్ని సంవత్సరాలుగా క్రీడా శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నటువంటి డివైఎస్ఓ సత్యవాణికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ క్రీడాకారులు వచ్చే క్రీడలకు సెలక్షన్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయం, అంతర్జాతీయం స్థాయిలో ఆడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చెన్నబోయిన రామదాసు, వరంగల్ జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండేటి రవీందర్ గౌడ్, వరంగల్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి ఈసాల లక్ష్మయ్య, వరంగల్ జిల్లా ప్రైవేట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం బాధ్యులు నాడెం సంతోష్, పరికి ప్రశాంత్, వజ్జ రాజేష్, ఉరుసుల శేఖర్, కుంట విజేందర్, కబడ్డీ రెజ్లింగ్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి

### -సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ

నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త



భారత రాజ్యాంగాన్ని,వాటి హక్కులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బీరెడ్డి సాంబశివ అన్నారు.సిపిఎం వరంగల్ జిల్లా స్థాయి శిక్షణ తరగతులు 4వ రోజు సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా బీరెడ్డి సాంబశివ మాట్లాడుతూ పెట్టుబడిదారీ సమాజంలో రాజ్యాంగం సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని అన్నారు.75 సంవత్సరాల స్వాతంత్ర్య ఫలాలు సామాన్య పేదలకు అందలేదని,బడా బూర్జువా పెట్టుబడిదారులకు కార్పొరేట్ పారిశ్రామికవేత్తలకు స్వాతంత్ర ఫలాలు అందాయని పేర్కొన్నారు.వినాశకరమైన మతతత్వ రాజకీయాలతో విద్వేష శక్తులను రెచ్చగొడుతూ బిజెపి లౌకికవాదానికి తూట్లు పొడుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకే దేశం,ఒకే మతం,ఒకే పార్టీగా మార్చి వేయడం చాలా బాధాకరమైన విషయమన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు మనమందరం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి, భూక్య సమ్మయ్య, నమిండ్ల స్వామి, హన్మకొండ శ్రీధర్, ఆరూరి కుమార్, ఎండి బషీర్, బోళ్ల సాంబయ్య, వి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల విభజనలో లోపించిన పారదర్శకత

నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డుల విభజనలో పారదర్శకత పూర్తిగా లోపించిందని ఎంసిపిఐయు నాయకులు కన్నం వెంకన్న, వంగల రాగసుధ, కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు.ఈ సందర్భంగా సోమవారం నర్సంపేట మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందించారు.ఇటీవల కొన్ని గ్రామాలను నర్సంపేట మున్సిపాలిటీలో విలీనం చేయగా ఆ గ్రామాల ఓటర్లను రెండు,మూడు వార్డుల్లో వేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.గ్రామాల విలీనంతో ఒకవైపు ప్రజలు ఉపాధి కోల్పోగా ఇది చాలదన్నట్టు ప్రజలను మరింత అస్థిరపరిచేందుకు అధికారులు ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.అదే రకంగా పట్టణంలోని జ్యోతిబసు నగర్, కారల్ మార్క్స్ కాలనీలో చాలా ఏళ్లుగా సమస్యలు వెంటాడుతున్నాయని ఈ సమస్యలను పరిష్కరించడంలో పాలకవర్గాలు ఘోర వైఫల్యం చెందారన్నారు.ఇప్పటికైనా కాలనీలో అంతర్గత రోడ్లు డ్రైనేజీ వ్యవస్థను వెంటనే పరిష్కారం చేసే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.లేనిపక్షంలో దశలవారిగా ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషుక్, పట్టణ నాయకులు బైరబోయిన నరసయ్య, బెజ్జంకి పుష్పనీలా, జన్ను విజయ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### -వైద్యాధికారి జైపాల్‌రెడ్డి

నల్లబెల్లి, జూన్ 9, ప్రభాతవార్త



రాభోయే వర్షాకాలం సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి జయపాల్‌రెడ్డి లెంకాలపల్లి గ్రామస్తులకు సోమవారం అవగాహన కల్పించారు. లెంకాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ వైద్య శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణి కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అంటువ్యాదులు ప్రభలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రత తరుచు చేతులను శుభ్రం చేసుకునే ప్రక్రియను కొనసాగించాలన్నారు. ఇంటి పరిసరాలలో మురికి నీరు నిల్వ ఉండకుండా చూడటంతో పాటు ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. అనారోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యాధికారులను సంప్రదించి తగు చికిత్స చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కోమల, హబ్సీబ, కిషన్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జమాలే బహర్ దర్గా ఉర్సు ఉత్సవాల నిర్వహణ

నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలో మల్లంపల్లి రోడ్డు అంబేద్కర్ సెంటర్ వద్ద గత హజ్రత్ సయ్యద్ జమాలే బహార్ బాబా దర్గా ఉర్సు ఉత్సవములు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడాను ఘనంగా నిర్వహించారు.జూన్ 7న సందల్(గంధము) కార్యక్రమం నిర్వహించారు.జామే మజీద్ నర్సంపేట నుండి సందల్ గంధము ఊరేగింపు సాయంత్రం 7గంటలకి ప్రారంభించి నర్సంపేట పురవీధుల గుండా ఊరేగిస్తూ రాత్రి 11గంటలకి దర్గా ప్రాంగణం వద్ద సలాం,ఫాతిహా,దువా,కార్యక్రమాలు నిర్వహించి గంధము కార్యక్రమాన్ని ముగించారు.జూన్ 8వ తేదీన ఆదివారం ఉర్సు కార్యక్రమం నిర్వహించారు.ఉర్సులో భాగంగా దర్గా ప్రాంగణం వద్ద రాత్రి 8గంటలకు అన్నదాన కార్యక్రమం,రాత్రి 8:30నిమిషాలకు బయాన్ కార్యక్రమం,రాత్రి 9గంటలకు ఖవ్వాలి ప్రోగ్రాం నిర్వహించారు.జామే మజీద్ నర్సంపేట నుండి ఖందిల్ ఊరేగింపు రాత్రి 9గంటలకు ప్రారంభించి పురవీధుల గుండా ఊరేగిస్తూ రాత్రి 12గంటలకి దర్గా ప్రాంగణం వద్ద ముగించి తర్వాత ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆరోగ్యంగా ఉండాలని దువా,ఫాతిహా(పూజా) కార్యక్రమాలు నిర్వహించారు.ఈ ఉర్సు కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని తమ ముడుపులను చెల్లించి కోరికలు కోరారు.చాదర్,గిలాఫ్ సమర్పించారు.ఈ ఉర్సు కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి సహకరించినటువంటి పోలీస్ సిబ్బందికి,నగర పంచాయతీ సిబ్బందికి,ఎలక్ట్రానిక్ మరియు ప్రింటి మీడియా మిత్రులకు,మత పెద్దలకు కమిటీ తరపున ధన్యవాదాలు చెప్పారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ అహ్మద్, ఖలీల్, రషీద్, మజ్జు, రబ్బానీ, వజీర్, యాకుబ్, జలీల్ అఖిల్, జాహెద్, తాజ్, సోను ఇమ్రాన్, పాషా, ముర్షద్, హఫీజ్, రియాజ్, ఖాదర్, బుడెన్, అన్వర్, సలీం, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మహ్మదాపురం హైస్కూల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

దుగ్గొండి, జూన్ 9, ప్రభాతవార్త

మండలంలోని మహ్మదాపురం హైస్కూల్‌లో 2004- 2005 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చదువు నేర్పిన గురువులకు గుండ శ్రీనివాస్, ఉమాశంకర్ శాలువాలు, బోకెలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెంచాల సతీష్, సుకినె నరేష్, పొన్నం అశోక్, ఇనుముల కిషోర్, శివ, ఎలకంటి మహేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## క్రిమిసంహారక మందు తాగి బాలుడు ఆత్మహత్య

నల్లబెల్లి, జూన్ 9, ప్రభాతవార్త



ఓ మహిళ 14 సంవత్సరాల బాలుని కర్రతో విపరీతంగా కొట్టడంతో జెల్ల శ్రీకాంత్(14) అనే బాలుడు మనస్థాపం చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని కొండాపూర్ గ్రామంలో ఆదివారం సాయంత్రం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు గ్రామస్తుల కథనం ప్రకారం మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన జెల్ల రమేష్ లచ్చమ్మ కుమారుడు వేసవికాలం సెలవులు ఉండడంతో తమకున్న నాలుగు మేకలు మేపేందుకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకున్నాడు.ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన ముగ్గురు నలుగురు కలిసి మేక మాంసం కోసుకున్నారు.మృతుడి చేతికి రక్తం అంటడంతో కాళ్లు చేతులు కడుక్కుందామని పక్కవాళ్ళ నీటి గోళం దగ్గరికి వెళ్లి చేతులు కడుక్కుంటుండగా ఇదే గ్రామానికి చెందిన కోలా కొమరమ్మ అనే వ్యక్తి కులం పేరుతో దూషిస్తూ కర్రతో ఆ బాలున్ని విపరీతంగా కొట్టడంతో ఆ దెబ్బలకు తాళలేక మనస్థాపం చెంది సమీపాన ఉన్న గుర్తుతెలియని క్రిమిసంహారక మందు తాగి అపస్మారక స్థితిలో ఉండడంతో ఇది గమనించిన స్థానికులు నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు.బాలుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి.మృతి చెందిన బాలుడి చిరుప్రాయంలోనే తండ్రి మృతి చెందాడు.మృతునికి తల్లి ఇద్దరు సోదరీమణులు ఉన్నారు.ఈ సంఘటనపై బాధ్యులైన కోల కొమరమ్మపై ఫిర్యాదు చేసినట్లు మృతుడి తల్లి పేర్కొంది.మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై వి.గోవర్ధన్ పేర్కొన్నారు.

# డిప్యూటీ సీఎం దృష్టికి పలు సమస్యలు

### హామీ ఇచ్చిన బట్టి విక్రమార్క

### పరిష్కారం దిశగా కార్మిక సమస్యలు

*భూపాలపల్లి, జూన్ 09, ప్రభాతవార్త*

ఉత్తర తెలంగాణలో విస్తరించి ఉన్న సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న గని కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా మరో ముందడుగు పడిందని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి జన ప్రసాద్ వెల్లడించారు. హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిసిన జనక్ ప్రసాద్ సింగరేణి కార్మికుల సమస్యలను దృష్టికి తీసుకుపోగా సమస్యల పరిష్కారం కు ముగింపు జరుగుతుందని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు. ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కృషి ఫలితంగా సింగరేణిలో అనేక ఏళ్లుగా ఎదురుచూస్తున్న మారుపేర్ల మార్పు సమస్య పరిష్కార దిశగా ముందడుగు పడిందని అన్నారు. సింగరేణిలో దీర్ఘ కాలిక సమస్య అయినా మారుపేర్ల మార్పు సమస్యపై వారు కూలంకషంగా చర్చించారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేసిన విషయం



ప్రస్తావిస్తూ , తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోల్ బెల్ట్ ఏరియా మంత్రి శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రత్యేక కృషితో అనేక కీలక చర్యల గురించి వివరించారు . వేలాది కార్మికుల ఎన్నో ఏళ్ల నెరవేరని 3540 ఏళ్ల వయో పరిమితి పెంపు, కాంట్రాక్ట్ కార్మికులకు ..5,000 బోనస్, ..1 కోటి ప్రమాద బీమా – వంటి పలు సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చిన వెంటనే పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సింగరేణి లో ఎన్ని ఏళ్లుగా చాలా మంది కార్మికులు మారు పేర్ల మార్పు వల్ల ఇబ్బంది పడుతున్నారని వారికి తెలియచేసారు. సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క, మారుపేర్ల మార్పును ప్రభుత్వం అనుమతించేందుకు అంగీకారం తెలిపారు. తద్వారా తలెత్తే న్యాయపరమైన సమస్యలను దృష్టిలో ఉంచుకుని, వాటికి పరిష్కారం చూపేలా యాజమాన్యానికి తగిన సూచనలు ఇవ్వాలని సంబధిత అధికారులకు సూచించారు. సింగరేణి కార్మికులకు సంబంధించిన ఇతర సమస్యలను సైతం వివరించారు. సిఐఎల్ ఉద్యోగుల తరహాలో సింగరేణి కార్మికులకు పెర్క్స్ పై ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలనీ.ఓన్ యువర్ ఓన్ హౌస్ పథకాన్ని అమలు చేయాలనీ, కార్పొరేట్ మెడికల్ బోర్డు నియమాల్లో మార్పులు చేయాలనీ, ఉద్యోగం నుండి తొలగింపబడిన మైనింగ్ సిబ్బందికి ఒక్కసారి అవకాశమివ్వాలనీ, హైదరాబాద్‌లో 100 రోజుల్లో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మించాలనీ కోటారు. సింగరేణిలో ఐటీ కంపెనీ కంపెనీ ఏర్పాటు చేయాలనీ, స్థానిక ఉద్యోగాలను పెంచేందుకు అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు.పెండింగ్‌లో ఉన్న 3,700కు పైగా ఉద్యోగులకు సంబంధించిన కేసుల కోసం ఒకసారి లోక్ అదాలత్ నిర్వహించి పరిష్కరించాలనీ, భవిష్యత్తు కోసం కొత్త గనుల ప్రారంభాన్ని వేగవంతం చేయాలనీ కోరారు. ఈ ప్రతిపాదనలపై భట్టి విక్రమార్క గారు సానుకూలంగా స్పందిస్తూ, వీలైనంత త్వరగా పరిష్కార చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు జనక్ ప్రసాద్ వివరించారు.

జయశంకర్ వార్త

## ఈనెల 11న ఆర్ ఓ ఆర్ పై సమావేశం

*భూపాలపల్లి, జూన్ 09, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో ఎస్సీ రూల్ ఆఫ్ రిజర్వేషన్ వెరిఫికేషన్ టీం బృందం హాజరవ్వడం జరుగుతుందనీ సింగరేణి కాలరీస్ ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ గడిపి చక్రపాణి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ కమిటి కి కన్వీనర్ గా మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ , సింగరేణి లైసెన్ ఆఫీసర్ దుర్గం రామచందర్, కమిటి సభ్యులు గా భూపాలపల్లి ఎస్సీ లైసెన్ ఆఫీసర్ ఆర్ చంద్రశేఖర రావు, ప్రెసిడెంట్ డాక్టర్ రాజేశ్వర్ , వైస్ ప్రెసిడెంట్ ఎఫ్ వి రావు, జనరల్ సెక్రెటరీ నాగేశ్వర్ రావు, జాయింట్ సెక్రటరీ కనుకుల తిరుపతి హాజరవుతున్నట్లు తెలిపారు. దళిత కార్మికులకు ఎవరికైనా ప్రమోషన్ కు సంబంధించి ఏమైనా వివిధ గనులపై సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ఆర్వోఆర్ బృందం తో కలిసి సమస్యలు పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్ కు అభినందనలు

*భూపాలపల్లి, జూన్ 09, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నియమితులైన సింగరేణి ముద్దుబిడ్డ ఐ ఎన్ టి యు సి నాయకులు అట్లూరి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనక్ ప్రసాద్ సోమవారం మర్యాదపూర్వ కలిసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర రాజధానిలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ జనరల్ సెక్రెటరీ వికాస్ కుమార్ యాదవ్, సింగరేణి డిప్యూటీ సీఎం బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

*మరిపెడ,జూన్9,ప్రభాతవార్త:*



బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సీతారాంపురం ప్రధానోపాధ్యాయులు గుగులోతు అర్జున్‌నాయక్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపాలిటి కేంద్రంలోని పూలబజార్, కున్యతండాలో విద్యార్థుల నమోదు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, ఉచిత పాఠ్యపుస్తకాలు, వారంలో మూడుసార్లు కొడిగుడ్లు, రాగిజావ పంపిణి చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నత విద్యార్హతలు కలిగి అంకితభావంతో పనిచేస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలతో విద్యను అందిస్తున్నామని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగాల మహేష్‌గౌడ్, వెంకటేశ్వరరావు, సందీప్‌కుమార్, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బీరన్న గుడికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణం 2వ వార్డులో సోమవారం బీరన్న గుడికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఫాదర్ రఫాయేల్ సేవలు మరువలేనివి: ఎమ్మెల్యే దొంతి

*చెన్నారావుపేట, జూన్ 9, ప్రభాతవార్త*



చర్చి ఫాదర్ రఫాయేల్ చేసిన సేవలు ఎప్పటికి మరిచిపోలేమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామానికి చెందిన ఏటుకూరి రఫాయేల్ అనే చర్చిఫాదర్ ఇటీవలే మృతిచెందిన విషయం తెలిసిందే. ఆయన సంతాప సభ గ్రామంలోని చర్చి ఆవరణంలో సోమవారం ఏర్పాటు చేశారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఆత్మశాంతికోసం మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పుట్టిపెరిగిన రఫాయేల్ ప్రజాసేవలో ఎంతో ఎత్తుకు ఎదిగాడన్నారు. ఒక పక్క ప్రజలకు దైవమార్గాన్ని చూపుతూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాడన్నారు. ఎంతో మంది నిరుపేదలకు అండగా నిలిచాడన్నారు. అలాంటి వ్యక్తి లేకపోవడం ఎంతో బాదకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ, మండల గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే దొంతి

*నర్సంపేట, జూన్ 9, ప్రభాతవార్త*

నర్సంపేట పట్టణం 2వ వార్డు,16వ వార్డులలో ఇందిరమ్మ ఇండ్లకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముగ్గులు పోసి భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్న భోజన పథకం బిల్లులను వెంటనే చెల్లించాలి

*భూపాలపల్లి, జూన్ 09, ప్రభాతవార్త*

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వర్కర్స్ కార్మికులకు నాలుగు నెలల పెండింగ్లో బిల్లులను వెంటనే చెల్లించాలని రాష్ట్ర మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కొరిమి సుగుణ డిమాండ్ చేశారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ (అనుబంధం) ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా అదన కలెక్టర్ అశోక్ కుమార్, డీఈఓ రాజేందర్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కొరిమి సుగుణ మాట్లాడుతూ.. జిల్లాలో మధ్యాహ్న భోజన కార్మికులకు నాలుగు నెలలుగా వంట బిల్లులు ఇవ్వలేదని వెంటనే వారికి పెండింగ్ బిల్లులను చెల్లించాలని కోరారు. అట్లాగే కోడిగుడ్లు, అల్పాహార బిల్లులు కూడా పెండింగ్ లో ఉన్నాయని వాటిని కూడా చెల్లించాలన్నారు. రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమవుతున్న తరుణంలో మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాక ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్నారని, వెంటనే ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించి మధ్యాహ్నం భోజన కార్మికులను ఆదుకోవాలని ఈ సందర్భంగా సుగుణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి ్మ, ఉమాదేవి, బెల్లంకొండ స్వప్న, సంబడి చంద్రక్క, వేముల రాజేశ్వరి, సమత, సరోజన, కళావతి, మమత, వెంకటలక్ష్మి ్మ తదితరులు పాల్గొన్నారు.



# గ్రీన్‌ల్యాండ్, ప్రభుత్వ భూముల

**-ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారు**

**-ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తే చర్యలు తప్పవు**

**-అధికారుల తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే**

**-ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**

మహబూబాబాద్ బ్యూరో్,ప్రభాతవార్త: గ్రీన్‌ల్యాండ్, ప్రభుత్వ భూములలో ఇంటి నిర్మాణాలకు ఎలా అనుమతులు ఇచ్చారని సంబంధిత అధికారులపై మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ మండిపడ్డారు. సోమవారం మున్సిపాలిటి కార్యాయలంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో వారు పాల్గొన్నారు. ప్రజల అవసరాల కోసం



వినియోగించుకోవాల్సిన గ్రీన్‌ల్యాండ్‌లను, ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇతరుల ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం సరైంది కాదని తక్షణమే వివరణ ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధికి కొంతమంది అధికారుల పనితీరు తలనొప్పిగా మారిందన్నారు. ప్రజాపాలనలో రేవంత్ సర్కార్ నిరుపేదలకు ఇళ్ళు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, ఉచిత బస్ వంటి పథకాలతో పాటు మెరుగైన వైద్యం కోసం ఆరోగ్యశ్రీ లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. రానున్న వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాదులు వ్యాపించకుండా దోమల మందును పిచికారి చేయాలని, మున్సిపాలిటి పరిధిలోని వీదిలైట్ల సమస్యను తక్షణమే పరిష్కరించాలని, డ్రైనేజి వ్యవస్థను శుభ్రపరుచాలని, గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, వంటి వ్యాదులు వ్యాపించకుండా వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రైల్వేట్రాక్‌తో ప్రజలు ఒక వైపు నుండి మరోవైపు వెళ్లాలంటే అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారికోసం రైల్వే ఫుట్ఓవర్ బ్రిడ్జిని తక్షణమే నిర్మించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందించాల్సిన సేవల విషయంలో ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, డిఈ ఉపేందర్, ఎలక్ట్రికల్ డిఈ విజయ్, టిపిఎస్ ప్రవీణ్, ఎఈ సంగీత, వెంకటేశ్వర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పాలియేటివ్ విభాగంలో వాహనంకై ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూన్9,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పాలియేటివ్ విభాగంలో పనిచేయుటకు ప్రభుత్వ నియమనిబంధనలకు లోబడే విధంగా వాహనాన్ని వినియోగించుటకై అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సోమవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లాలో అన్ని మండలాలు, గ్రామాల్లో నెలకు 2500కిలోమీటర్లు తిరుగాల్సి ఉంటుందని, దీనికి గాను రూ.50వేలు నెలకు చెల్లించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 14న సాయంత్రం 5గంటల లోపు జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ధరకాస్తులు సమర్పించాలని ప్రకటనలో తెలిపారు.

## ప్రభుత్వ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకై ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్ టౌన్,జూన్9,ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు హకీంపేట, కరీంనగర్, ఆదిలాబాద్‌లో నాల్గోవ తరగతి ప్రవేశానికై విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా డిప్యూటి ఎస్.ఓ జ్యోతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ జూన్ 16నుండి 19వరకు మండలస్థాయిలో ఎంపిక చేసి వారిని జిల్లాస్థాయిలో జూన్ 23నుండి 26వరకు అందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో జూలై 1 నుండి 5వరకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. హకీంపేటలో బాలబాలికలకు చేరో 20సీట్లు, కరీంనగర్‌లో చెరో 20సీట్లు, ఆదిలాబాద్‌లో చేరో 20సీట్లకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు సంబందిత జిల్లా క్రీడా, యువజన శాఖ అధికారులను సంప్రదదించాలని తెలిపారు.

## బిర్సాముండా స్ఫూర్తితో ఆదివాసి హక్కుల రక్షణకై పోరాడాలి

మహబూబాబాద్ టౌన్,జూన్9,ప్రభాతవార్త:



ఆదివాసి పోరాట యోదుడు బిర్సాముండా స్ఫూర్తితో ఆదివాసి హక్కుల రక్షణకై పోరాడాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. బిర్సాముండా 125వ వర్ధంతిని పురస్కరించుకొని సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో మొదటిసారిగా బ్రిటిష్ వలస పాలకుల సామ్రాజ్య శక్తులకు వ్యతిరేకంగా పోరాటలు చేసింది ఆదివాసీలేనని అందులో ముందువరుసలో ఉన్నది బిర్సాముండా అన్నారు. భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం బిర్సాముండా ఆదివాసీలందరిని ఏకం చేసి ఆదివాసిలపై అణిచివేత, దోపిడికి పాల్పడ్డ బ్రిటిష్ పాలకులపై తిరుగుబాటు చేసిన గొప్ప వీరుడు బిర్సాముండా అని కొనియాడారు. బిర్సాముండా స్ఫూర్తితో ఆదివాసిల హక్కుల కోసం, రక్షణ కోసం ఆదివాసిల చట్టాలను కాపాడుటకు అన్ని వర్గాల ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, వామపక్షవాదులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి రవి, గుజ్జుదేవేందర్, గుగులోతు హరినాయక్, భీమానాయక్, రామ్మూర్తి, ఆనంద్, మోహన్‌నాయక్, మధు, వెంకన్న, శశి, నాగమణి, శంకర్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన చేతన ఫౌండేషన్

బయ్యారం,జూన్9,ప్రభాతవార్త:



చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ఉచిత ట్రైసైకిళ్ళ, వీల్‌చైర్‌లు అందజేయగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. సామాజిక బాధ్యత కలిగిన సంస్థల నుండి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలన్నారు. ఫౌండేషన్ ప్రసిడెంట్ వెనిగళ్ల అనిల్‌కుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమమే చేతన ఫౌండేషన్ లక్ష్యం అన్నారు. ఈ సాధనాల ద్వారా వారు స్వతంత్ర్యంగా జీవించాలనే ఉద్దేశ్యంతో మేము ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఫౌండేషన్ సభ్యులు పసుమర్తి రంగారావు, దొడ్డ సీతారామయ్య, చంద్రకాని నవీన్, మాదినేని నర్సింహరావు, షేక్ రషీద్, స్వరూప్, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## భూటకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను వెంటనే రద్దు చేయాలి

**-ప్రజావాణిలో జిల్లా అధనపు కలెక్టర్‌కు వినతి**

**-ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్**

మహబూబాబాద్ టౌన్,జూన్9,ప్రభాతవార్త: మహబూబాబాద్ జిల్లాలో నిర్మించిన పర్మిషన్ లేని భూటకపు ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను వెంటనే రద్దు చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ భవనంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో జిల్లా అధనపు కలెక్టర్‌కు పిర్యాదు అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ మండలం శనిగపురం రెవెన్యూ వీరారం తండాకు చెందిన భూక్య శ్రీను, వారి కుటుంబానికి చెందిన భూములు సర్వే నెంబర్లు 275,278,279లలో 30ఎకరాల భూమి ఉండగా పట్టానికి చెందిన ప్రైవేట్ వైద్యుడు వారి అనుచరులతో కలసి ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించి రెవెన్యూ వ్యవస్థను తప్పుదోవ పట్టించిన సదరు వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజనుల భూములను కబ్జాచేయడంతో అతనితోపాటు అతని అనుచరులపై ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసుతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు అయ్యాయని వారు గుర్తుచేశారు. గిరిజన భూములను కబ్జాచేసిన సదరు ప్రైవేట్ వైద్యుని పై చట్టపరమైన చర్యలు తీసుకోని గిరిజన కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. లేనియెడల మానుకోట మున్సిపాలిటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూక్య బాలాజీనాయక్, భూక్య శ్రీనునాయక్, లాల్‌సింగ్‌నాయక్, రవీందర్‌నాయక్, మల్సూర్‌నాయక్, బిక్షంనాయక్, కిరణ్‌నాయక్, సంతోష్‌నాయక్, వీరేందర్‌నాయక్, రూప్లిబాయి, శాంతి, తార, కల్పన, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రునాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన జయ్‌నాయక్

మరిపెడ,జూన్9,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర నూతన డిప్యూటి స్పీకర్‌గా నియమించబడ్డ ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రు నాయక్‌ను సోమవారం మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జర్పుల విజయ్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అదిష్ఠానం రామచంద్రునాయక్‌ను డిప్యూటి స్పీకర్‌గా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అనతికాలంలోనే రాష్ట్రస్థాయిలో ఉన్నత పదవులు స్వీకరించి మరింత ప్రజాసేవ చేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం తనపై ఎలాంటి బాధ్యత ఉంచిన శిరసావహిస్తానని అన్నారు. తాను ఏ పదవి స్వీకరించినా నియోజకవర్గానికి అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అన్నారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## గంగమ్మ ఆలయంలో బోనాలు

బయ్యారం,జూన్9,ప్రభాతవార్త:



మండలంలోని వెంకట్రాంపురం పంచాయతీ పరిధిలో యాదవులు తమ కులదైవమైన గంగమ్మ తల్లి ఆలయంలో సోమవారం బోనాలను ఘనంగా నిర్వహించారు. పెద్దగొల్ల జక్కుల దేవేశ్వరరావు, సారగొల్ల దిడ్డి రామయ్య ఆధ్వర్యంలో గంగమ్మతల్లికి దప్పు,చప్పుళ్ల మధ్య నైవేద్యం సమర్పించి బోనాలు చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురువాలని, ప్రజలను చల్లగా చూడాలని గంగమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిడ్డి వీరబాబు, తిరుమలేష్, విడోయిన అంజయ్య, కసినిబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ పోరాటలు

తొర్రూరు జూన్ 09 ప్రభాతవార్త



ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎస్ టి యూ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి అన్నారు. ఎస్ టి యూ 79వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో ఎస్టియూ జెండా ఆవిష్కరించి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎస్టీయూలోని సీనియర్ కార్యకర్త తాండాల చంద్ర ప్రకాష్ ను శాలువాల కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకరాచారి మాట్లాడుతూ ఉద్యోగులకు 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ను రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు, డిఏలు ప్రభుత్వం నేటికీ విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు. ఈ కొత్త అకాడమిక్ ఇయర్ లో టీచర్ల బదిలీలు, ప్రమోషన్లను చేపట్టాలని కోరారు. పాఠశాలల్లో ఉపాధ్యాయుల సర్దుబాటు నియమాలను సడలింపు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్ టి యూ దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, గుంటుక శ్రీనివాస్, గుంటుక యాకయ్య, హరికృష్ణ చారి, కొరవి హైమావతి, చిర్రగోని రమేష్, రాజేశ్వర్, సంపత్ కుమార్, రవి, ఎస్టియూ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసిన టిపిసిసి సభ్యులు

నెక్కొండ, జూన్ 9, ప్రభాతవార్త



మండలంలోని గుండ్రపల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా సోమవారం ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేసి ఇందిరమ్మ గృహ నిర్మాణ అమలు పత్రాన్ని టిపిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి అందించారు. మండల అధ్యక్షులు బక్కి అశోక్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తాటిపత్రి నాగేంద్రమ్మ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుఉలు సింగం ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, చల్ల పాపిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బోల్ల శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పిసిసి సభ్యులు

నెక్కొండ, జూన్ 9, ప్రభాతవార్త



నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామానికి చెందిన కోరుకొండ రాజమ్మ అనారోగ్యంతో మరణించగా మృతదేహానికి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, నర్సంపేట ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్, అలంకానిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంపెల్లి శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం

దుగ్గొండి, జూన్ 9, ప్రభాతవార్త

విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం అయ్యే విధంగా చేస్తామని విద్యుత్ ఏఈ రామ్మూర్తి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ఈ నెల 10న సిజిఆర్ ఎఫ్‌వన్ విద్యుత్ వినియోగదారులతో ముఖాముఖి దుగ్గొండి విద్యుత్ కార్యాలయంలో జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ వినియోగదారుల సమస్యలు పరిష్కార వేదిక మంగళవారం జరుగుతుందన్నారు. ఉదయం 10.30 నుండి 1గంటల వరకు దుగ్గొండి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ వినియోగదారుల సమస్యల ముఖాముఖి ద్వారా తెలుసుకొని ఫిర్యాదు నమోదు చేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## రైతు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

గార్ల, జూన్9 ప్రభాతవార్త:




మండల పరిధి రెవిన్యూ గ్రామాలలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించనున్న రెవిన్యూ సదస్సులను భూ సమస్యలున్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. రైతుల భూసమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవిన్యూ చట్టంలో భాగంగా సోమవారం మండల పరిధి ముల్కనూరు గ్రామపంచాయితీలో జరుగుతున్న రెవిన్యూ సదస్సులను ఆయన సందర్శించి పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతు గ్రామస్థాయిలో రెవిన్యూకు సంబందించిన భూసమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, ఈనెల20 వరకు కొనసాగే రెవిన్యూ సదస్సులలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తమరెవిన్యూ గ్రామాలలో నిర్వహించే రెవిన్యూ సదస్సులలో భూసమస్యలున్న ప్రతి రైతు పాల్గొని సమస్యల పరిష్కారం కోసం ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. గతంలో తమపరిధిలో లేని అనేక భూసమస్యలకు ఈకొత్త చట్టంలో అనేక మార్గాలున్నాయని తెలిపారు. సులభంగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిధిలో పరిష్కరించడం కోసం ప్రవేశపెట్టి మొదటిసారి పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగి ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రెవిన్యూ సదస్సులు జరుగుతున్నాయన్నారు. జిల్లా వ్యాప్తంగా రెవిన్యూ గ్రామాలలో షెడ్యూలు ప్రకారం ముందస్తుగా సమాచారం అందించి సదస్సుల నిర్వహణకు పకడ్బందిగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ శారధ, డిప్యూటి తహశీల్దార్ సంజీవ్, ఆర్ఐ బి.రామకృష్ణ, రెవిన్యూసిబ్బంది, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, తదితరులున్నారు.

## టిబి క్షయవ్యాధి సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

గార్ల, జూన్9 ప్రభాతవార్త:



టిబి, క్షయవ్యాధి సోకకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ టి. శివకుమార్ సూచించారు. టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధి కొత్తపోచారం సబ్‌సెంటర్ పరిధి కోట్యానాయక్ తండా గ్రామంలో టిబి ముక్త్ భారత్ అభియాన్ క్యాంపును నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు టిబి పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైద్యులు డాక్టర్ టి. శివకుమార్, హెచ్‌ఈఓ శ్రీహరి, సూపర్‌వైజర్లు ఇస్మాయిల్ బేగ్, వెంకటేశ్వరావు, ఎంఎల్‌హెచ్‌పి జయరాం, ఏఎన్ఎంలు జ్యోత్స్న, ఇంద్రజ, తదితరులున్నారు.

**పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్యశిబిరం:** ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధి రాంపురం గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు, వైద్యసిబ్బంది పాల్గొని రోగులను పరీక్షించి సంబందిత మందులు పంపిణి చేశారు.




## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 9



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ ముగ్గు పోసే కార్యక్రమంలో ఎంపీడీవో హరిప్రసాద్ సోమవారం పాల్గొన్నారు అనంతరం లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు కాంగ్రెస్ నాయకులు బైరు అశోక్ గౌడ్,గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్,మాజీ ఎంపిటిసి కదిరె జగన్,కొయ్యడి ఏకాంతం, నాయిని కొమరయ్య,మాదగాని ఉప్పలయ్య, కొయ్యడి శ్రీనివాస్,చెడుపాక శేఖర్, బొమ్మెర రమేష్,పంచాయతీ కార్యదర్శి వేద రాజేశ్వర్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిష్కరిస్తాం

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 9



ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల తాసిల్దార్ కుసుమ రవీందర్ అన్నారు సోమవారం మండలం పరిధిలోని ఇనుగుర్తి,చిన్ననాగారం గ్రామాలలో భూ భారతి చట్టంపై రెవెన్యూ సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని నాలుగు రెవెన్యూ గ్రామాలలో ఐదు రోజులుగా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని అయా గ్రామాల నుండి 1269 దరఖాస్తులు వచ్చాయని వీటిని పరిశీలించి త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ తోట శ్రీనాథ్,ఆర్ ఐ నరసింహారావు,రికార్డు అసిస్టెంట్ సందీప్, రాజ్ కుమార్, శ్రీను గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ రవిచంద్ర ను సన్మానించిన అంబేద్కర్ సంఘం

ఇనుగుర్తి ప్రభాతవార్త జూన్ 9

ఈనెల 3వ తేదీన రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పిన విషయం తెలిసిందే విగ్రహావిష్కరణ అనంతరం జరిగిన సభ విజయవంతమైన నేపథ్యంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను స్వగ్రామం ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ప్రముఖులు శాలువాతో సోమవారం సత్కరించారు సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, గౌరవాధ్యక్షులు గుజ్జునూరి బాబురావు,బేతమల్ల చంద్రయ్య,గుజ్జునూరి వెంకన్న,తమ్మడపల్లి యాదగిరి, కోశాధికారి గోపాన్ దాస్ కృష్ణ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.



# ఆదివాసీ పోరాట యోధుడు బిర్సాముండా కు ఘనంగా 125వ వర్ధంతి : తుడుం దెబ్బ

*కొత్తగూడ జూన్ 09 ప్రభాత వా*

మ్తత మార్పిడిలకు వ్యతిరేకంగ, ఆదివాసీ సాంస్కృతి సంప్రదాయలు విచ్ఛిన్నం కాకుండ,జల్‌జంగిల్‌జమిన్ పై హక్కులు కావాలని పోరాటం చేసిన బిర్సా ముండ 125వ వర్ధంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గుమ్మడి లక్ష్మీ ్మనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ఒక గిరిజన విప్లవ పోరాట వీరుడు బిర్సముండా ప్రస్తుతం ఝార్ఖండ్ రాష్ట్ర ప్రాంతానికి చెందిన ముండా తెగకు చెందిన బీర్సా అక్కడ క్రైస్తవులు చేస్తున్న మతమార్పిడులకు వ్యతిరేకంగా ఉద్యమించాడు. గిరిజనుల జీవన విధానాలను మార్చి వేస్తున్న క్రైస్తవ సంస్థలకు వ్యతిరేకంగా ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు విచ్ఛిన్నం కాకుండా జల్‌జంగిల్‌జమీన్ మాది అంటూ బ్రిటిష్ వారితో పోరాడాడు. గిరిజనులు స్కూల్లో చేరి చదువుకోవాలంటే క్రైస్తవులుగా మారాలి అన్నది ఆ ప్రాంత భావన. బిర్స నీ సైతం మతం మార్చి బిర్స డేవిడ్ గా పిలిచారు. మిషనరిలు. మిషనరుల మోసాన్ని తెలుసుకొని తిరిగి తన జాతి ధర్మానికి కట్టుబడి క్రైస్తవ సంస్థల ఆగడాల మీద పోరాటం చేశాడని అన్నారు.బ్రిటిష్ రాణి రాజ్యం అంతం చేసి మన రాజ్యం మనం స్థాపించుకుందాం అని నినాదంతో పోరాటం ప్రారంభించిన బిర్స ముండా అని అన్నారు.బ్రిటిష్ పాలకులు వారి తాబేదారుల కప్పములను నిరసించి తిరుగుబాటుకు నాయకత్వం వహించాడు. ఇదంతా 20 ఏళ్ల యువకుడి గానే బిర్స సాధించాడు. బిర్సముండా నాయకత్వంలో విల్లంబులు బాణాలు ధరించి పోరాటం ప్రారంభించారు. గిరిజనులు ఏడు ఎనిమిదేళ్ల పాటు ఆ పోరాటం అలా సాగింది.1889 సంవత్సరంలో ఆ తిరుగుబాటు తారస్థాయికు చేరిందన్నారు. బహిరంగ ప్రదేశంలో బిర్స ముండా కి ఏమన్నా జరిగితే స్థానికులు సహించరానీ గ్రహించిన పోలీసులు హడావుడిగా ఆయన్ని రాంచీలో ఉన్న జైలుకు తరలించారు.జైల్ లో బిర్స ముండా ను చిత్రహింసలు చేసి జైల్లో కలరా సోకిందని తప్పుడు మాటలతో గిరిజనులను నమ్మించి జైలులో విష ప్రయోగం చేసి చంపేసి బిర్సా ముండా కీ బహిరంగంగ అంతక్రియలు చేసి అతని హీరోగా చేయటం ఇష్టం లేని బ్రిటిష్ పాలకులు జైలు ఊడ్చే వ్యక్తి చేత కొరివి పెట్టించారు. హుర్ము నది తీరంలో అంతక్రియలు జరిపి ఆ ప్రదేశం గుర్తుపట్టడానికి వీలు లేకుండా చేశారు. తుడుం దెబ్బ మండల అధ్యక్షుడు కార్యక్రమం లో పూనెం సందీప్, గుమ్మడి లక్ష్మీ ్మ నారాయణ ఆగబోయిన ప్రశాంత్ ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు, ఆదివాసీ ఉద్యోగులు చుంచ సారయ్య దొర, కల్తీ ఎల్లయ్య, వాసం కిషేందర్, ఆదివాసీ నాయకులు తాటి సుదర్శన్,ఈసం శోభన్, ఈసం రంగా రావు, పున్నల్స సారంగపాణి, తుర్స క్రిష్ణ,ఏంపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.






# అంగన్వాడి సెంటర్‌ను యధా స్థానంలోనే కొనసాగించాలి

*కొత్తగూడ జూన్ 09 ప్రభాత వా*

అంగన్వాడి సెంటర్ ను ఏద స్థానంలో నే కొనసాగించాలని వేలిబెల్లి గ్రామంలోని గిరిజన ప్రాథమిక పాఠశాల యందు ఉన్నటువంటి



అంగన్వాడి సెంటర్ ను అదే గ్రామంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ వద్దకు తరలిస్తున్నారని, అలా తరలించకుండా ఉండేందుకు ప్రాథమిక పాఠశాల యందే ఒక రూమును కేటాయించడం జరుగుతుందని కొత్తగూడ కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ రెడ్డి కోరారు. సోమవారం వేలుబెల్లి స్కూలు ను బడిబాట కార్యక్రమంలో భాగంగా ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ ఇక్కడి నుండి మరో చోటికి తరలించవద్దని, పై అధికారులకు తెలియజేస్తానని అన్నారు. ఆ పిల్లలకు ప్రత్యేక రూమును కేటాయిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులకు ఆ పాఠశాల ఉపాధ్యాయులు చుంచ సారయ్య, సూర్యనారాయణ, పినబోయిన పాపారావు , రవి తెలియజేశారు.

# గూడూరు రెవెన్యూ సదస్సులో రైతుల అర్జీలు

*గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త*

గూడూరు మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో వివిధ భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి



138 ధరఖాస్తులు అందాయి. గూడూరు ఉమ్మడి పంచాయతి పరిధిలోని గూడూరు, ఏపూరు, బ్రాహ్మణపల్లి, మర్రిమిట్ట, లైన్‌తండా గ్రామపంచాయతీలకు చెందిన రైతులు ఈ రెవెన్యూ సదస్సులో పాల్గొని అర్జీలు పెట్టుకున్నారు. ఇదే రోజు తీగలవేణి గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆ ఉమ్మడి పంచాయతి పరిధిలోని తీగలవేణి, లక్ష్మీపురం, పాటిమీదితండా గ్రామాల రైతులు తమ ధరఖాస్తులు అందజేసారు. ఈ సదస్సులో కేవలం 31 మంది రైతులు మాత్రమే తమ సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు అందజేసినట్లు అధికారులు తెలిపారు. గూడూరులోని రైతువేదిక భవనంలో తహసిల్దార్ నాగభవాని ఆధ్వర్యంలో, తీగలవేణి ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో డిప్యూటీ తహసిల్దార్ కోమల ఆధ్వర్యంలో ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ రెండు సదస్సుల్లో సాదా బైనామాకు సంబంధించిన ధరఖాస్తులే ఎక్కువగా అందినట్లు వారు తెలిపారు.

# ఎస్ఎస్‌సి టాపర్‌కు సన్మానం

*గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త*

తాను చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల్లో ఆ పాఠశాల టాపర్‌గా నిలిచిన మండలంలోని అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన మండల సాయి యశ్వంత్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. అప్పరాజుపల్లి గ్రామంలో ఎస్ఎస్‌సి వరకు లేకపోవడంతో గతంలో ఇక్కడ హెచ్ఎంగా పని చేసి కేసముద్రం మండలం పెనుగొండ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న భీముడు చొరవతో గ్రామానికి చెందిన మండల శ్రీను కుమారుడు సాయి యశ్వంత్ పెనుగొండ హైస్కూల్‌లో చేరి గత విద్యాసంవత్సరంలో ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలు రాసాడు. అందులో 549 మార్కులతో పాఠశాల టాపర్లలో ఒకడిగా నిలిచాడు. కాగా బడిబాట కార్యక్రమంలో భాగంగా భీముడు ఆధ్వర్యంలో సోమవారం అప్పరాజుపల్లి గ్రామాన్ని సందర్శించి సాయి యశ్వంత్‌తో పాటు అతని తల్లిదండ్రులను కూడా శాలువాలతో సన్మానించారు. పలువురు గ్రామస్తులు కూడా యశ్వంత్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ పాఠశాల ఉపాధ్యాయులు భీముడు, మల్లేష్‌లతో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# జోరుగా ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజలు

**మండలం లో ప్రతీ గ్రామంలో ఇండ్ల కు ముగ్గులు పోస్తున్న అధికారులు**

*కొత్తగూడ జూన్ 09 ప్రభాతవా*


త్తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తరుణం ఆసన్నమైంది పేదింటి వాడి సొంతింటి కల నెరవేరే అవకాశం మరి కొద్ది రోజుల్లో పూర్తవునుందని మండల అధ్యక్షులు వజ్జ సారయ్య అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎప్పుడో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లులు తప్ప , తెలంగాణ రాష్టం సిద్ధించిన తర్వాత రాష్ట్ర ప్రజలు సొంతింటి కల నెరవేరుతుందని కోటి ఆశలతో ఎదురు చూశారు. కానీ గత పాలకుల నిరక్ష ్యం వారి స్వార్థాలతో పదేళ్లపాటు సొంత గూడు లేక అల్లాడిపోయిన తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చాలా ఊరటనిచ్చింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొత్తగూడ మండలంలోని చాలా గ్రామల లో ప్రభుత్వ గృహ నిర్మాణం శాఖ అధికారులు పంచాయతీ కార్యదర్శిల ఆధ్వర్యంలో ముగ్గులు పోసే కార్యక్రమం ప్రతీ గ్రామల లో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గెలిచింది మా బతుకులకు కూడు గూడు వెలుగు వచ్చింది అంటున్న ప్రజలు కొత్తపల్లి గ్రామం లో నేడు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఇందిరమ్మ లబ్ధిదారుల తో కలిసి ఇందిరమ్మ.. ..ఇండ్లకు ముగ్గుపోసిన కార్యక్రమం మండల అధ్యక్షులు వజ్జ సారయ్య , డీసీసీ జనరల్ సెక్రటరీ బానోత్ రూపుసింగ్, యువజన అధ్యక్షులు బోయినేని ప్రశాంత్ రెడ్డి,నాయకులు మాజీ సర్పంచ్ సూర్య, కాట్రోజు బిక్షపతి,సోలం వెంకన్న,సిరిగిరి సురేష్, వేణు,రాజు, పాల్గొన్నారు.



# బొద్దుగొండ వద్ద మళ్లీ ప్రమాదం

*గూడూరు, జూన్ 9, ప్రభాతవార్త*

జాతీయ రహదారిపై మండలంలోని బొద్దుగొండ వద్ద గుంతలమయంగా ఉన్న రోడ్డుపై సోమవారం మరో ప్రమాదం చోటు చేసుకుంది. జాతీయ రహదారి నిర్మాణం చేపట్టకుండా వదిలేసిన ఈ ప్రాంతంలో ఐదేళ్లుగా నిర్మాణ జాప్యం జరుగుతున్న నేపథ్యంలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల గురించి, ఈ దుస్థితిని అధికార, అనధికార ప్రముఖులు పట్టించుకోని వైనం గురించి 'వార్త' జిల్లా ఎడిషన్‌లో సోమవారమే ' ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపేది' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దురదృష్టవశాత్తు అదేరోజు మళ్లీ ఆ రోడ్డుపై ఒక కారు ప్రమాదానికి గురైంది. భద్రాద్రి కొత్తగూడెం నుండి హైదరాబాద్‌కు వెళుతున్న కారు గుంతలమయంగా ఉన్న రోడ్డు వద్ద ప్రమాదానికి గురై రోడ్డు కిందికి ఫల్టీ కొట్టిందని స్థానికులు తెలిపారు. కారు నడుపుతున్న వ్యక్తి అదృష్టవశాత్తు స్వల్ప గాయాలతో బయటపడగా కారు కొంత డ్యామేజ్ అయిందని తెలిపారు. దగ్గరికి వచ్చే వరకు రోడ్డు సరిగా లేని విషయం గుర్తించని కారు నుడుపుతున్న వ్యక్తి ఒక్కసారే బ్రేక్ వేయడంతో కారు రెండు ఫల్టీలు కొట్టిందని తెలిపారు. ఈ దృశ్యం చూసిన వారు అక్కడికి చేరుకొని కారును లేపి అందులో ఉన్న వ్యక్తిని బయటకు తీసినట్లు తెలిపారు. సంవత్సరాల తరబడి రోడ్డు దుస్థితి గురించి పట్టించుకోని పరిస్థితి పట్ల బొద్దుగొండవాసులు మరో మారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికైనా అధికారులు వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడకుండా వెంటనే రోడ్డు పునరుద్దరణ పనులు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



# మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

## -పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**
కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ్య(సీతక్క) అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి సి.ఎస్ కె.రామకృష్ణారావుతో కలసి ఆయా జిల్లాల కలెక్టర్‌లతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్‌లు ఏర్పాటు చేస్తున్నామని వీటికి అనువైన స్థలాలను ఎంపిక చేయాలని ఒక పెట్రోల్ పంప్ ద్వారా 10కుటుంబాలు బాగుపడుతాయన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్‌మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీకి అద్దెబస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. నవంబర్ నాటికి జిల్లాలో చేపట్టిన నూతన ఇందిరా మహిళా శక్తి భవనాలను పూర్తిచేయాలని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించినస్థాయిలో లేదన్నారు. మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషిచేసిన మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పున:ప్రారంభోత్సవం సందర్భంగా పండగా వాతావరణంలో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ప్రక్రియ గాంధీజయంతి నాటికి పూర్తిచేయాలన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్‌ల ఏర్పాటు కోసం సబ్‌స్టేషన్ పరిధిలో 8ఏకరాల అనువైన భూమి 10రోజుల్లో గుర్తించాలన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బడిబాట కార్యక్రమం నడుస్తుందని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. 100శాతం పిల్లలు బడులల్లో ఎన్‌రోల్‌మెంట్ కలిగి ఉండాలని, బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా కార్యాచరణ అమలు చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ రూ.75 ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. 110కనఓట్లతో 22జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని వీటిలో ప్రభుత్వం 19కోట్లు విడుదల చేసిందని తెలిపారు. నారాయణ పేట జిల్లాలో మహిళ సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని, అదేవిధంగా అన్ని జిల్లాల్లో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని, అదేవిధంగా అన్ని జిల్లాల్లో పెట్రోల్ పంప్‌లు ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6నుండి10గుంటల భూమిని గుర్తించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మహబూబాబాద్ నుండి అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డిడబ్ల్యూఓ ధనమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారులు, రాజేశ్వర్, అప్పారావు, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**బయ్యారం,జూన్9,ప్రభాతవార్త:**
బయ్యారం మండలం జగత్రావుపేట, కొత్తపేటలో జరుగుతున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను సోమవారం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల భూసమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవెన్యూ చట్టంలో భాగంగా గ్రామస్థాయిలో రెవెన్యూకు సంబందించి భూ సమస్యలను పరిష్కరించేందుకు ఈ సదస్సులను నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్20వరకు కొనసాగే ఈ సదస్సులో రైతులు పాల్గొని తమ భూసమస్యల పరిష్కారం కోసం ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. గతంలో తమ పరిధిలో లేని అనేక సమస్యలకు కొత్త చట్టంలో అనేక మార్గాలు ఉన్నాయన్నారు. సులభంగా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కరించుకోవడం కోసం రాష్ట్రవ్యాప్తంగా సదస్సులు జరుగుతున్నాయని, జిల్లావ్యాప్తంగా రెవెన్యూ గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం ముందస్తుగా సమాచారం అందించి సదస్సుల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. కలెక్టర్ వెంట తహశీల్దారు నాగరాజు, ఆర్.ఐలు, సీనియర్ అసిస్టెంట్‌లు, జూనియర్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై విచారణ జరపాలి

## ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి

**ములుగు, జూన్ 9, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై విచారణ జరపాలనీ టీఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి జిల్లా కలెక్టర్ ను కోరారు. కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వటమేమిటి. అధికారులపై చర్యలు తీసుకోవాలనీ కోరారు. గ్రామాలలో పేద ప్రజలకు కాకుండా కాంగ్రెస్ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆరోపించారు. ములుగు జిల్లా కలెక్టర్ ని కలిసి ఇందిరమ్మ ఇండ్ల అవకతవకలపై విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాలని కోరారు. అధికారులు పంపిణీ చేయాల్సిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో పంపిణీ చేయడం ఏమిటని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సామికొమ్ము రమేష్ రెడ్డి ప్రశ్నించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇచ్చిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ములుగు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగక పోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని సానికొమ్ము రమేష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గండి కుమార్, వేములపల్లి బిక్షపతి, గొర్రె సమ్మయ్య, కోగిల మహేష్, వాంకుడోతు రాందాస్, ఉయ్యాల భద్రయ్య, గడ్డమీద భాస్కర్, పాడియా చంటి, నునావత్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**
జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో సోమవారం ప్రత్యేక ఉప కలెక్టర్‌లు సుహాసిని, హనుమాన్ నాయక్‌లతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌లు వివిధ సమస్యల గురించి వినతులు ఇచ్చేందుకు వచ్చిన వారి నుంచి వివరాలను తెలుసుకొని, తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా 64ఆర్జీలను వారు స్వీకరించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్‌లతో వీడియో



కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని పెండింగ్‌లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజావాణి అనంతరం జిల్లా అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్ లు జిల్లా అధికారులందరితో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సీఎం ప్రజావాణి అర్జీలను, జిల్లా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, సత్వరమే పరిష్కరించాలన్నారు. అదే విధంగా పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంలో వేగం పెంచి, త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. అదే విధంగా రేషన్ కార్డుదారులకు జూన్ మాసంలో మూడు నెలలకు సంబంధించి (జూన్, జులై, ఆగస్టు) రేషన్ బియ్యం 30వ తేదీ వరకు ఇవ్వడం జరుగుతుందని, కావున రేషన్ కార్డుదారులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, డీడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డీసీఎస్ఓ సరస్వతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మావోలు అమర్చిన ఐఈడీ పేలి ఏఎస్పీ మృతి

## -ధృవీకరించిన సుక్మా జిల్లా ఎస్పీ

## -పోలీసు శాఖలో తీవ్ర విషాధఛాయలు

**ములుగు క్రైం బ్యూరో ప్రభాతవార్త :**
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో గల కొంటా – ఎర్రబోరా రహదారిలోని డోంద్రా సమీపంలో జరిగిన ఐఈడీ పేలుడులో సుక్మా జిల్లా కొంటా డివిజన్ అదనపు పోలీసు సూపరింటెండెంట్ ఆకాష్ రావు గిర్పుంజే సోమవారం ఉదయం అమరులయ్యారు. ఈ ఘటనను సుక్మా జిల్లా ఎస్పీ ధృవీకరించారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ... అదనపు ఎస్పీ ఆకాష్ రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కొంటా భాను ప్రతాప్ చంద్రకర్, ఇన్‌స్పెక్టర్ సోనాల్ గవ్లా, ఇతర జవాన్లు ఆ ప్రాంతంలో నక్సలైట్లు వాహనాన్ని తగలబెట్టిన సంఘటనను దర్యాప్తు చేయడానికి పాదచారుల



గస్తీ విధుల్లో ఉన్నారు. సెర్చ్ ఆపరేషన్ సమయంలో, ఒక ఐఈడీ పేలి ఆకాష్ రావు గిర్పుంజే (అదనపు ఎస్పీ కొంటా), భానుప్రతాప్ చంద్రకర్ (సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కొంటా) మరియు ఇన్‌స్పెక్టర్ సోనాల్ గవ్లా (స్టేషన్ ఇన్‌ఛార్జ్, కొంటా) గాయపడ్డారు .గాయపడిన వారందరినీ ప్రాథమిక చికిత్స కోసం కొంటా ఆసుపత్రికి తరలించారు. ఆకాష్ రావు గిర్పుంజే ఐఈడీ ప్రత్యక్ష ప్రభావంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స సమయంలో ఆకాష్ రావు తుది శ్వాస విడిచారు. ఆకాష్ రావు గిర్పుంజే (42) రాయ్‌పూర్ జిల్లా నివాసి మరియు 2013 బ్యాచ్‌కు చెందిన డైరెక్ట్ రిక్రూట్ డీఎస్పీ. ఆయన 2024 సంవత్సరం నుండి కొంటాలో అదనపు పోలీసు సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. మన్పూర్‌మోహ్లా మరియు సుక్మా వంటి ఎల్‌డబ్ల్యూఈ ప్రభావిత ప్రాంతాలలో పనిచేసిన ఛత్తీస్‌గఢ్ పోలీసులలో ఆయన అత్యంత ధైర్యవంతులైన యోధులలో ఒకరు. గాయపడిన ఇతర అధికారులైన భానుప్రతాప్ చంద్రకర్ (సబ్‌డివిజనల్ పోలీస్ ఆఫీసర్, కొంటా), ఇన్‌స్పెక్టర్ సోనాల్ గవ్లా (స్టేషన్ ఇన్‌ఛార్జ్, కొంటా) ప్రస్తుతం ప్రమాదం నుండి బయటపడ్డారు. మెరుగైన చికిత్స కోసం వారిని విమానంలో ఉన్నత వైద్య కేంద్రానికి తరలిస్తున్నారు. ఆకాశ్ రావు గిర్పుంజే భౌతికకాయాన్ని అంత్యక్రియలు, గౌరవ వందన కోసం రాయ్‌పూర్‌కు తరలించారు. ఈ దుఃఖ సమయంలో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం, పోలీసు ప్రధాన కార్యాలయం, అన్ని పౌరులు మరియు పోలీసు కుటుంబం అమరవీరుడు ఆకాశ్ రావు గిర్పుంజే కుటుంబానికి అండగా నిలుస్తున్నాయని ఎస్పీ పేర్కొన్నారు. ఆయన త్యాగం సీపీఐ (మావోయిస్ట్) వంటి క్రూరమైన, కుట్రపూరిత సంస్థను పూర్తిగా నాశనం చేయాలనే నిబద్ధతను మరింత బలోపేతం చేస్తుందని వ్యాఖ్యానించారు.

# రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## -- తహశీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

రైతుల భూ సమస్యల పరిష్కారానికే అన్ని రెవెన్యూ గ్రామాల్లో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని, రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మండల తహశీల్దార్ నల్ల వెంకటరెడ్డి అన్నారు. సోమవారం జమ్మికుంట మండలంలోని వావిలాల, నగురం, నాగారం, పాపక్కపల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా




తహశీల్దార్ నల్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యల పరిష్కారం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూ భారతి చట్టం రూపొందించారని, దీని ద్వారా ప్రతి రెవెన్యూ గ్రామంలో రైతు సదస్సులు నిర్వహించి రైతుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వావిలాల, నగురం, నాగారం, పాపక్కపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు గ్రామంలోని రైతులు 161 దరఖాస్తులను రెవెన్యూ అధికారులకు అందించారని తెలిపారు. రైతు సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని, దీనిపై ప్రజలకు గతంలోనే అవగాహన కల్పించడం జరిగిందని, ఇప్పుడు ప్రతి రెవెన్యూ గ్రామంలో జరగబోయే భూ భారతి సదస్సుకు ముందు రోజే మా సిబ్బంది ఆ గ్రామంలో ఉన్న రైతులకు అవగాహన కల్పించి వారికి అప్లికేషన్లు అందించడం జరుగుతుందని, రైతు సమస్యలను అప్లికేషన్ ద్వారా సదస్సులో అందిస్తే సరిపోతుందని తహశీల్దార్ తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో సదస్సులు నిర్వహించడం, రైతులు సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం, తహశీల్దార్ వెంకట్ రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గడ్డం శంకర్, సత్యనారాయణ, ఎంపిఎస్ఓ రెవిన్యూ సిబ్బంది, సర్వేయర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోలీసులు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఈనెల 8న మహమ్మద్ ముస్కాన్ అనే మహిళ బిజిగిరి షరీఫ్ లో జరిగే ఉర్సు ఉత్సవానికి హైదరాబాద్ నుండి తన కుటుంబంతో కలిసి వచ్చి దర్శనం ముగించుకొని తన చెల్లెలుతో కలిసి ఐస్ క్రీమ్ తినడానికి వెళ్తే అక్కడ మహమ్మద్ అబ్దుల్ నయీమ్ అనే వ్యక్తి తనని వెంబడిస్తూ సైగలు చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించి ఇబ్బందులకు గురిచేశాడని పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

# సూపరిండెంట్ నారాయణ రెడ్డి కి సన్మానం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నూతన సూపరిండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి ని సోమవారం తెలంగాణ బిసి సిటిజన్స్ ఫెడరేషన్ నాయకులు ఘనంగా సన్మానించారు. మీ హయాంలో హుజురాబాద్ ఆసుపత్రి పేదలకు మరిన్ని సేవలు అందించే విధంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య, బిసి సిటిజన్ ఫోరం అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి సందేల వెంకన్న, ఆకుల సదానందం, ఉప్పు శ్రీనివాస్ పటేల్, ఇప్పకాయల సాగర్, రాఘవుల శ్రీనివాస్, ముషం రమేష్, పల్లె సతీష్, సందుపట్ల సదానందం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్లో అతిథి అధ్యాపకుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

తిమ్మాపూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు గణితాన్ని బోధించుటకు అతిథి అధ్యపకుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. అభ్యర్థులు ఎంఎస్సీ బీఈడీ అర్హతలు కలిగి ఉండవలెనని బోధనలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యతను ఇస్తూ డెమో ద్వారా అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరుగును అని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వనజ గారు తెలిపారు. దరఖాస్తులు ఈనెల 12వ తేదీ వరకు సమర్పించగలరని 13 వ తేదీన డెమో నిర్వహించబడునని తెలియ జేశారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించగలరని తెలిపారు.

# తూర్పు కోటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం.

### సంగారబోయిన ఇంద్రసేన స్మారక భవనానికి 20 లక్షలు.

### పెరక కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయిస్తా.

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీదర్ రావు

వరంగల్ కలెక్టరేట్ జూన్ 9 ప్రభాతవార్త:

37వ డివిజన్ తూర్పు కోటను అన్ని విధాలుగా అభివృద్ధి పరచుటకు కృషి చేస్తామని మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావు అన్నారు. సోమవారం ఆయన గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తో



కలిసి ముదిరాజ్ కమ్యూనిటీ హాల్, యాదవవాడ సీసీరోడ్స్, సీసీ డ్రైన్స్ నిర్మాణం కోసం శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ అధ్యక్షత వహించగా కొండా మురళీదర్ రావు మాట్లాడుతూ... ముదిరాజ్ భవన్ (సంగరబోయిన ఇంద్రసేన స్మారక భవన్) కు 20 లక్షలతో పాటు మరో 20 లక్షలు మంజూరు చేయించి పైన ఇంకో అంతస్తు కట్టిస్తామని, పెరక కమ్యూనిటీ హాల్ కు కూడా నిధులు మంజూరు చేస్తామని, రాబోయే కాలంలో తూర్పు కోట అన్ని విధాల అభివృద్ధికీ ప్రత్యేక నిధులతో సంపూర్ణ అభివృద్ధి కీ కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ లతో పాటు కార్పొరేటర్స్, మాజీ కార్పొరేటర్స్, మాజీ మార్కెట్ డైరెక్టర్ సంగారబోయిన చందర్ స్థానిక నాయకులు, ప్రజలు, అధికారులు, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ( ఐఫోన్ )తిరిగి బాధితుడికి అప్పగించిన సుబేదారి పోలీసులు.

ప్రభాతవార్త సుబేదారి:

డి. రవీందర్ రెడ్డి అడ్వకేట్స్ కాలనీ, హనుమకొండ అనే వ్యక్తి ఈరోజు అనగా 09/6/25 రోజున పని నిమిత్తం అడ్వకేట్స్ కాలనీ నుండి సుబేదారి కి వచ్చే క్రమంలో మార్గమధ్యంలో తన సెల్ ఫోన్ ను ప్యాంట్ జేబులో నుండి జార విడిచినాడు. తను ఎంత వెతికిన కనిపించకపోయేసరికి డి. రవీందర్ రెడ్డి వెంటనే డయల్ 100 ద్వి సుబేదారి పోలీస్ స్టేషన్ వారికి చేయగా బ్లూ కార్ప్ కానిస్టేబుల్ డి. అఖిల్ మరియు మహిళా హెడ్ కానిస్టేబుల్ అరుణ లు వెంటనే స్పందించి నిమిషాల వ్యవధిలోనే పోగొట్టుకున్న సెల్ ఫోన్ అతనికి అప్పగించినారు.



# జిల్లాలో పర్యటించిన శిక్షణ ఐఏఎస్ అధికారులు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జనగామ జిల్లాలో శిక్షణ ఐ.ఏ.ఎస్. అధికారుల బృందం ఉషా నేతృత్వంలో కొయ్యాడ ప్రణయ్, సౌరబ్‌శర్మ, హరీష్‌చౌదరి, క్యారలీన్, సలోనిలు సోమవారం కలెక్టర్ కార్యాలయంకు చేరుకోగా అదనపు కలెక్టర్‌లు



పింకేష్ కుమార్, రోహిత్‌కుమార్‌లు స్వాగతించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సమావేశమై జిల్లా ప్రధాన్యతాంశాలపై చర్చించారు. అనంతరం జనగామ మండలంలోని పెంబర్తి కో-అపరేటివ్ సొసైటీ కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వస్తువులను పరిశీలించారు. అదేవిధంగా రఘునాధపల్లిలోని కన్యకపరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. వీరివెంట లైజన్ అధికారులుగా జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రవీందర్‌లు ఉన్నారు.

# హెల్తీ అండ్ హైజిన్ కుకింగ్‌పై రెండురోజుల శిక్షణ

జనగామ రూరల్, జూన్ 9 ప్రభాతవార్త :

కేజీబీవీ జిల్లా స్థాయి హెల్తీ అండ్ హైజిన్ కుకింగ్‌పై జిల్లాస్థాయి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం జీసీడీఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ మండలం చౌడారం కేజీబీవీలో నిర్వహించారు. ఈసందర్భంగా హెల్తీ అండ్ హైజిన్ వంట తయారీకి కిచెన్ ఎస్ఓపి పాటిస్తూ కొత్త మెనూ ప్రకారం వివిధ రకాల వంటకాలను ఏ



విధంగా తయారు చేయాలో, ఎలాంటి శుభ్రత ప్రమాణాలు పాటించాలి అని స్టేట్ లెవెల్‌లో శిక్షణపొందిన డిఆర్పిల ద్వారా వంట మనుషులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోండా, వడ, పొంగల్, ఎగ్‌బజ్జి, ఆనియన్ పకోడా, టమోటా చట్నీ, పల్లి చట్నీ, కోకోనట్ చట్నీ, కంద గ్రేవీ కర్రీ పప్పు, బాయిల్డ్ ఎగ్, కర్రీ మొదలగునవి పోషకాలు లోపించకుండా ఏ విధంగా తయారు చేయాలో శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారులు నవీన, రాణి అకౌంటెంట్లు మమత రజిని, బచ్చన్నపేట్, చిల్పూర్, దేవరుప్పుల, ఘన్పూర్ స్టేషన్, చౌడారం, కొడకండ్ల కేజీబీవీల నుండి, యుఆర్ఎస్ నుంచి, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల నుండి హెడ్ కుక్స్, అసిస్టెంట్ కుక్స్ మొత్తం 42మంది పాల్గొన్నారు.

# మంత్రి అడ్లూరిని కలిసిన పరశురామ్

జనగామ, జూన్ 9 ప్రభాతవార్త :

తెలంగాణ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ మాదిగను నియమించడం శుభపరిణామంఅని కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా. జేరిపోతుల పరశురామ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్‌లో అడ్లూరి లక్ష్మణ్ ను కలసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోకరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశజ్యోతి



డ. [illegible] శాసనసభ్యులు సభ్యులు అంబేద్కర్ వాది అడ్లూరి లక్ష్మణ్ అని కొనియాడారు. కార్యక్రమంలో కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ [illegible] ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, గ్యాదరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిర్వహించే రెవిన్యూ సదస్సులో పాల్గొనున్న ఎమ్మెల్యే కోరం

గార్ల, జూన్9 (ప్రభాతవార్త):
మండల పరిధి గార్ల(గ్రామపంచాయితీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించనున్న రెవిన్యూ సదస్సులో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య పాల్గొనున్నారని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి నూతన రెవిన్యూ చట్టం ప్రకారం గార్ల, మర్రిగూడెం గ్రామపంచాయితీ పరిధి భూ సమస్యలున్న ప్రతి రైతు రెవిన్యూ సదస్సులో పాల్గొని ధరఖాస్తులు చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యూత్‌కాంగ్రెస్ నాయకులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

దుగ్గొండి, జూన్ 9, ప్రభాతవార్త




బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి అన్నారు.మండలంలోని వెంకటాపురం, బీసీ కాలనీ, మండల కేంద్రం లక్కమారపల్లి గ్రామాలలో బడి బాట కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు.ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి అవగాహన కల్పించారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటే ఉచిత విద్య,రవాణా సౌకర్యం, ఉపకార వేతనం, మధ్యాహ్న భోజనం,పాఠ్య పుస్తకాలు అందిస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తరగతి గదుల్లో డిజిటల్ తరగతులతో ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధిస్తారన్నారు. ఉపాధ్యాయులు ఎస్కె అహ్మద్, సుశీల, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జల్లిలో పశువుల పాక దగ్ధం

చెన్నారావుపేట, జూన్ 9, ప్రభాతవార్త



పశువుల పాక దగ్ధమైన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో సోమవారం నెలకొంది.స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గ్రామానికి చెందిన ముదిరాజు కులపెద్ద కాట కుమారస్వామి అనే వ్యక్తి పశువులు కోళ్లను పెంచుకుంటు కొద్దిపాటి వ్యవసాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడన్నారు.ఇటీవలే లక్షకు పైగా ఖర్చు చేసి పశువుల కోసం షెడ్డు వేశారన్నారు.కాగా మధ్యాహ్నం సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ప్రమాదం జరిగిందన్నారు.దీంతో మంటలు అంటుకున్నాయన్నారు.వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు అందులో ఉన్న లేగ దూడలను బయటకు తీయడంతో ప్రాణాపాయం తప్పిందన్నారు.స్థానికులు గమనించి మంటలు అర్పిన అప్పటికే పశువుల పాక పూర్తిగా దగ్ధమైందన్నారు.దీంతో సుమారు లక్ష వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు పేర్కొన్నారు.కాగా నష్టపోయిన బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలి

**ఈ సందర్భంగా 3 సంవత్సరాలలోపు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమంలో గ్రామ పంచాయతీలు ,గ్రామ ప్రజలను భాగస్వాములను చేయా లి**



**నల్గొండ. ప్రతినిధి ,ప్రభాతవార్త జూన్ 9** ఈనెల 10 న "అమ్మ మాట అంగన్వాడి బాట" ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆమె జిల్లా సంక్షేమ అధికారిని, అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులతో పాటు, గ్రామ పెద్దలు అందర్నీ భాగస్వాములను చేయాలని చెప్పారు. అంగన్వాడీ ఆవరణలను శుభ్రంగా ఉంచుకోవడం,అనవసరమైన సామాగ్రిని తొలగించడం, చెత్తా,చెదారం తీసేసి పిల్లలు సంతోషంగా అంగన్వాడీలో చేరేలా తల్లుల కమిటీలు, స్వయం సహాయక సంఘాలతో గ్రామంలో తిరగాలని,అంగన్వాడీ ద్వారా అందించే సేవల గురించి తెలియజేయాలన్నారు. రోజువారీ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ 10 న అంగన్వాడీలను అలంకరించాలని ,తల్లి దండ్రులు పిల్లలతో సెల్ఫీ దిగడం, అంగన్వాడీ స్థాయిలో తల్లుల కమిటీలు, గ్రామైక్య సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పండగ వాతా వరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, 11 వ తేదీన ఇల్లిల్లు తిరిగి పూర్వ పాఠశాల విద్య పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు పాఠశాల పూర్వ విద్య గురించి, అంగన్వాడీ కార్యక్రమాల గురించి, కాలపట్టిక ,అన్ని విషయాలను తెలియ చేయాలని, పిల్లల్ని అంగన్వాడీలో చేర్చుకోవాలని ,పాఠశాల పూర్వ విద్య పూర్తిచేసిన పిల్లలకు సర్టిఫికెట్లు ప్రదానం చేయాలని, ఐదు సంవత్సరాల పైబడిన పిల్లల్ని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ఈ నెల 12 నుండి 16 వరకు అన్నీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషన్ కిచెన్ గార్డెన్ ల అభివృద్ధి, పౌష్టికాహార ప్రాముఖ్యత తెలియ జేయాలని, అభ్యసన కేంద్రాలకు గుర్తింపు, అందుకు తగ్గ మెటీరియల్ను సంసిద్ధం చేసుకోవడం, పిల్లల సంరక్షణ వంటివి చేపట్టాలన్నారు. ఈ నెల 17న సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వ హించాలని, పాఠశాల పూర్వ విద్య ప్రాముఖ్యతను మరోసారి అందరికీ తెలియ జేయాలని, ఇందుకు సంబంధించి అంగన్వాడీల ద్వారా అందించే పుస్తకాలు, అసెస్మెంట్ కార్డులు ప్రదర్శించాలని, తల్లిదండ్రులతో పాటు, తాతలు, అమ్మమ్మలు, నానమ్మలు అందర్నీ పిలవాలని, గ్రామ పెద్దలను గ్రామంలోని ప్రజలను ఇందులో భాగస్వాములు చేయాలని, ఆరోగ్యంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు అవార్డు ఇవ్వాలని, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె ఆదేశించారు.

## నల్గొండ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ టౌన్ జూన్ 09,ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం మరియు ఆర్డీవో కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి అక్కడ పరిపాలన పరిస్థితులు అధికారుల పనితీరు ప్రజలకు అందుతున్న సేవల తీరును సమీక్షి ంచారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి పలు ఫైళ్లను పరిశీలించి అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఏ విఫలత కూడా సహించబోమని హెచ్చరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా విని తగిన సూచనలు అధికారులకు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధిలో ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని మంత్రి కోరారు. ఈ ఆకస్మిక తనిఖీలు జిల్లా పరిపాలనలో జవాబు దారితనాన్ని పెంపొందించడానికి ప్రజల నమ్మకాన్ని పెంచడానికి దోహదం పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ ఆర్డర్స్ ఇవ్వాలి

**అక్రమ అరెస్టులను ఖండించండి: సిపిఎం**

**నల్గొండ టౌన్ జూన్ 09,ప్రభాత వార్త:** మా నుండి ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు లేకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలంటూ అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ లు ఖండించారు. సోమవారం పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో వారు మాట్లాడుతూ.. లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని అనేక రూపాల్లో ఆందోళన చేయడం జరిగిందని గుర్తు చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు నిర్మాణ దశలో ఉన్నందున ఇంకా ఎలాంటి పోరాట కార్యక్రమం రూపొందించలేదని అన్నారు. ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ఎలాంటి ఆందోళన కార్యక్రమం లేకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలంటూ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకురావడం సరి కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొంతమంది నాయకులు అరెస్టు చేయడం ద్వారా పోరాటాలు ఆపుతామనుకోవడం అవివేకం అన్నారు. తక్షణమే లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు పూర్తి కాగానే స్వాధీనపర్చాలని వారు డిమాండ్ చేశారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ సత్యశారద**

నల్లబెల్లి, జూన్ 9, ప్రభాతవార్త



భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి సదస్సులను రైతులు సద్వినియోగ పరుచుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశారద పేర్కొన్నారు. మండలంలోని కన్నారావుపేట, నందిగామ గ్రామాలలో సోమవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులను ఆమె సందర్శించి దరఖాస్తులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు యేండ్ల నాటి నుండి ఉన్న వ్యవసాయ భూ సమస్యలు పరిష్కరించుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూభారతి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులను రికార్డులలో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి పారదర్శకంగా పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. స్వీకరించిన దరఖాస్తులలో విచారణ పూర్తి అయిన వాటిన తక్షణమే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం రైతులను వివిధ రకాల సమస్యలకు సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. కన్నారావుపేట గ్రామంలో 350 దరఖాస్తులు, నందిగామ గ్రామంలో 141 దరఖాస్తులు, స్వీకరించినట్లు తహసీల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. ఇందులో ఎక్కువగా లావని పట్టా, సాదాబైనామా, వారసత్వం డిజిటల్ సంతకం పెండింగ్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, భూవిస్తరణ సవరణ తదితర సమస్యలపై రైతులు దరఖాస్తులు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.